



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 111 | ది. 1-8-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 111 | Date : 1-8-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |





VIZAG
ALLURI SITARAMA RAJU INTERNATIONAL AIRPORT
GMR AERO



# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

భారత ప్రధానమంత్రివర్యులు

**గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ గారిచే**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు

**గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు

**గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు**

ఆంధ్రప్రదేశ్ విద్యా & ఐటీ శాఖ మంత్రివర్యులు

**గౌ॥ శ్రీ నారా లోకేష్ గారు**

భారత పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు

**గౌ॥ శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గార్ల సమక్షంలో...**

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం

వేదిక
భోగాపురం

తేదీ: ఆగస్టు 01, 2026
సమయం: ఉ. 10 గం॥లకు

- ₹5,641 కోట్లతో... అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం
- మొట్టమొదటి సమగ్ర సివిల్ ఏవియేషన్ హబ్
- 60 లక్షల ప్రయాణికులు (భవిష్యత్తులో 4 కోట్లు)
- 25 వేల MT కార్గో సామర్థ్యం



- గత రెండేళ్లలో ఉత్తరాంధ్రకు ₹6.13 లక్షల కోట్ల పెట్టుబడులు
- 189 పైగా పరిశ్రమలు, ప్రాజెక్టులు
- 5.57 లక్షల ఉపాధి అవకాశాలు

## ఉపాధ్యాయ వృత్తికే గౌరవం తెచ్చిన రవికుమార్ - ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,జూలై 31 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం చోరంపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి సేవా భావంతో ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తీసుకువచ్చిన సుంద్రు రవి కుమార్ పదవీ విరమణ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కూటమి నాయకులతో కలిసి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సుంద్రు రవి కుమార్ ను ఘనంగా సత్కరించి వారి విద్యాసేవలను కొనియాడారు. ఎన్నో సంవత్సరాల పాటు వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుల సేవలు సమాజానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో విలువలు క్రమశిక్షణ జ్ఞానం పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని అన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎప్పటికీ కొనసాగుతాయని పేర్కొంటూ సుంద్రు రవి కుమార్ కు ఆరోగ్యకరమైన ఆనందకరమైన ఆయురా ఆ రోగ్యాలతో కూడిన విశ్రాంత జీవితాన్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజా ఆరోగ్యానికి అందరూ సహకరించండి

–ఈవో హరికృష్ణ కుమార్



**విస్సన్నపేట,జూలై 31 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని ఎ కొండూరు రోడ్డులో డ్రైనేజీ పూడిక సమస్యపై ఆక్రమణలు తొలగించాలని మూడు నెలల నుండి రెండుసార్లు నోటీసు ఇచ్చామని సోమవారం డ్రైనేజీ పూడిక తీయడం జరుగుతుందని ఈవో హరికృష్ణ కుమార్ తెలియజేశారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అందరి సహకారం అవసరమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

## కాగితను మర్యాదపూర్వకంగా కలిసిన కొప్పినీడి...



**కృత్తివెన్ను,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ శుక్రవారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి తన రిటైర్మెంట్ సభకు రావలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు బొర్రా వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు....

## తిరువూరులో ఎంఐపీ బియ్యం విక్రయ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



**తిరువూరు,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్ (MIP) కింద ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందుబాటులో ఉంచే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. కుమార్ తిరువూరులోని రైతు బజార్‌లో ఏర్పాటు చేస్తున్న ఎంఐపీ బియ్యం విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విక్రయ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు, నిల్వ సౌకర్యాలు, వినియోగదారులకు కల్పించాల్సిన మౌలిక వసతులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బియ్యం విక్రయాలను పారదర్శకంగా నిర్వహించాలని, నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, షాపు ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, పరిశుభ్రత, బోర్డులు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్ నిర్వహ ణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతు బజార్ నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండేళ్ల నమ్మకం -సంక్షేమం-అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం



**విస్సన్నపేట,జూలై 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, విస్సన్నపేట క్లస్టర్ ఇంచార్జ్ నెక్కలపు శ్రీనివాసరావు( డాబా శ్రీను ) సీనియర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలిశారు. రెండేళ్ల నమ్మకం సంక్షేమశీ అభివృద్ధి ఆర్థిక చేయూత, విద్యకు ప్రోత్సాహం, రైతు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక ప్రగతి, మహిళా సాధికారత,ఆరోగ్యం మరియు భద్రత, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి, విద్యార్థినికి 13000, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తదితర అంశాలను తెలియజే శారు. అదే సమయంలో త్రాగునీరు, సిసి రోడ్లు సంపూర్ణ ఆరోగ్యం తదితర విషయాలలో అవసరమున్న చోట ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పథక రచన చేస్తున్నట్లు వారు తెలియజేశారు

## ఆంధ్రప్రదేశ్ లో “గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని” ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**అనంతపురం, జూలై 31 (వార్తాప్రభ) :** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించింది. ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్దరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారి అభిషేక్ వ్యాజ్ చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందికి ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాలో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసును, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రెల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

## ప్రజల అభిమానమే నా బలం ఓటు వేసిన వారి హామీలను నెరవేర్చలేకపోయాను టైగర్ సూపర్ బజార్ శ్రీను



**విస్సన్నపేట,జూలై 31 (వార్తాప్రభ) :** తాను ప్రజల అభిమానమే బలంగా తాను ఓటర్ దేవుళ్ళ ఆశీస్సులతో గత ఎన్నికలలో తనను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన వారికి తానేమి ప్రభుత్వ పరంగా చేయలేకపోతు న్నానని టైగర్ సూపర్ బజార్ శ్రీను( నెక్కలపు శ్రీనివాసరావు ) మనస్థాపానికి గురయ్యారు. ఎన్నికలకు ముందు తన మద్దతు కోరిన వారు గెలిచిన తర్వాత నన్ను నమ్మి ఓట్లేసిన ఓటర్ల కుటుంబాలకు తానిచ్చిన హామీలను వదిలేసే గెలిచినవారి సహకారం లేక నెరవేర్చలేకపోయాను అన్నారు. ఓడ ఎక్కే ముందు ఒక మాట ఓడ ఎక్కిన తర్వాత మరి ఒక మాట అన్న చందంగా పలకరించిన వారు లేరన్నారు . సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో విపక్షంలో ఉన్న స్వభాక్షంలో ఉన్న నాపై పోటీ చేసి ఓడిపోయిన వాళ్లే నాడు నేడు కూడా నన్ను దూరంగా ఉంచుతున్నారన్నారు. పార్టీ సభ్యత్వానికి సైతం దగ్గరకు రానీయ లేదన్నారు. సభ్యత పుస్తకాలు కూడా ఇవ్వలేదని చెప్పారు.మాట ఇస్తే కట్టుబడి ఉంటానని నన్ను నమ్మిన వారికి భరోసాగా ఉంటానని ఇది అందరికీ తెలిసిందేనని ఎన్నికల ముందు తానిచ్చిన హామీలను గెలిచిన తర్వాత ఓట్లు వేసి గెలిపించిన ఓటరు దేవుళ్లకు ఇచ్చిన హామీలు నెరవేచ్చేం దుకు వారు సహకరించకపోవడంతో మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా తాను కృషి చేస్తానన్నారు. తాను ఏనాడు స్వార్థ ప్రయోజనాల కొరకు రాజకీయం చేయలేదని ఫలాపేక్ష లేకుండా ఎన్టీఆర్ కాలనీకి రోడ్డు నిర్మాణం నిర్వహించారని నాడు కొందరు గ్రావెల్ సరఫరా విషయంలో ఇబ్బంది పెడితే ఆనాడు ప్రస్తుత తిరువూరు నియోజకవర్గ వైసిపి పార్టీ ఇంచార్జి నల్లగట్ల స్వామిదాస్ రెవెన్యూ అధికారులతో మాట్లాడి గ్రావెల్ సరఫరాకు సిఫారసు చేయడంతో రోడ్లు నిర్మాణం నిర్వహించానని అదేవిధంగా ట్యూబ్ లైట్లు వేయించడం జరిగిందని చెప్పారు. తాను ఎవరికి ఏ సాయం చేసినా కుడి చేతితో ఇచ్చిన విషయం ఎడమ చేతికి తెలిసేది కాదని తాను అలా ఉండబట్టే వార్డులలోనికి వెళ్ళేటప్పుడు తనని పలకరించేందుకు అభిమానంతో వచ్చేవారు ఎందరు ఎందరో ఉన్నారు అన్నారు. కరోనా సమయంలో తన వంతు వందల మందికి చేయూతనివ్వడం జరిగిందని తెలియజేశారు. మనకున్న దానిలో ఉదారంగా మనం అందించిన సహాయం దేవుని ఆశీస్సులుగా మనకు లభిస్తాయన్నారు.

## ఆర్జీయూకేటీ--నూజివీడులో అభిరామ్ ఐఏఎస్ అకాడమీ 'నారీ శక్తి సివిల్ సర్వీసెస్ ఫెలోషిప్' ప్రారంభం

**నూజివీడు,జూలై 31 (వార్తాప్రభ) :** సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్న అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో 'నారీ శక్తి సివిల్ సర్వీసెస్ ఫెలోషిప్ ప్రోగ్రామ్' ఆర్జీయూకేటీ--నూజివీడు క్యాంపస్‌లో విశ్వవిద్యాలయ ఉప కులపతి మరియు నూజివీడు క్యాంపస్ ఇన్చార్జి డైరెక్టర్ ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభమైంది. కార్యక్రమం ప్రారంభంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమీ సాధించిన విజయాలు, సంస్థ ద్వారా సివిల్ సర్వీసెస్‌లో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ప్రతిబింబించే ప్రత్యేక ఆడియో--విజువల్ (ఏవీ)ను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విద్యార్థుల్లో సివిల్ సర్వీసెస్‌పై మరింత ఆసక్తిని కలిగించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆర్జీయూకేటీ నాలుగు క్యాంపస్‌లైన నూజివీడు, ఆర్కే వ్యాలీ, శ్రీకాకుళం, ఒంగోలు నుంచి మొత్తం 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులకు (ప్రతి క్యాంపస్ నుంచి 25 మంది చొప్పున) రెండు సంవత్సరాల పాటు అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఆన్‌లైన్ కోచింగ్‌ను పూర్తిగా ఉచితంగా అందించ నున్నట్లు అకాడమీ ప్రకటించింది. ఈ ఫెలోషిప్‌కు అర్హులైన విద్యార్థినుల ఎంపిక కోసం 2026 ఏప్రిల్ 4న నాలుగు క్యాంపస్‌లలో ఒకేసారి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఆ పరీక్షలో ఎంపికైన విద్యార్థినులను ఈ కార్యక్రమంలో అభినందించి, మెరిట్ సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు రెండు సంవత్సరాల ఉచిత ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్ ప్రదానం చేశారు. సివిల్ సర్వీసెస్ మరియు ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాల్లో విశిష్ట స్థానాలు సంపాదించిన ఆర్జీయూకేటీ పూర్వ విద్యార్థులైన హర్షిత ఎం (యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2025, ఆల్ ఇండియా ర్యాంక్ 520),




కె. రాజా మాథ్యూ (డిప్యూటీ కలెక్టర్), నిత్యశ్రీ (డిప్యూటీ రిజిస్ట్రార్), కృష్ణవేణి (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్సెస్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ అభిరామ్ విలసాగరం తన బృందంతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ & డైరెక్టర్ ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు మాట్లాడుతూ “దాదాపు 70 శాతం మంది విద్యార్థినులు ఉన్న మన క్యాంపస్ లో నారీశక్తి సివిల్ సర్వీసెస్ ఫెలోషిప్ వంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని, మీలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సమర్థవంత మైన ప్రజా సేవకులుగా మిమ్మల్ని తీర్చిదిద్దడంలో ఇలాంటి వేదికలు కీలక పాత్ర పోషిస్తాయని, యూపీపీఎస్సీ వంటి అత్యున్నత పోటీ పరీక్షల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మీలాంటి ప్రతిభావంతులైన విద్యార్థినుల ప్రాతినిధ్యం పెరగాలని” అన్నారు. ఈ కార్యక్రమాన్ని గూగుల్ మీట్ ద్వారా శ్రీకాకుళం, ఆర్కే వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌ల విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. నాలుగు క్యాంపస్‌ల నుంచి ప్రత్యక్షంగా మరియు ఆన్‌లైన్ ద్వారా కలిపి సుమారు 650 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ వంటి అత్యున్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులు లక్ష్యంపై స్పష్టమైన దృష్టితో కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించగల రని ప్రోత్సహించారు. అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ అభిరామ్ విలసాగరం మాట్లాడుతూ “తాను ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీ 2008 తొలి బ్యాచ్ పూర్వ విద్యార్థి కావడం ఎంతో గర్వకారణమని” తెలిపారు. అలాగే ముఖ్య అతిథులైన కె. రాజా మాథ్యూ, నిత్యశ్రీ, కృష్ణవేణి కూడా ఆర్జీయూకేటీ పూర్వ విద్యార్థులే కావడం విశేషమని పేర్కొన్నారు. అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థినుల కోసం ప్రారంభించిన ఈ ఫెలోషిప్‌ను వచ్చే బ్యాచ్ నుంచి విద్యార్థులకు కూడా విస్తరించి, వారికి సైతం ఉచిత కోచింగ్ అందించే ప్రణాళిక ఉందని వెల్లడించారు. ఆర్జీయూకేటీ విద్యార్థుల్లో సివిల్ సర్వీసెస్‌పై ఆసక్తిని పెంపొందిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన కోచింగ్ అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం విశేష స్పందన పొందింది. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య అమరేంద్ర కుమార్, ఈఐటీపీ డీన్ శ్యామ్, సెంట్రల్ అకడమిక్ డీన్ దువ్వూరి శ్రావణి, అకడమిక్ డీన్ సాదు చిరంజీవి, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, హెచ్ఈ & సీఈ సెల్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జి రామకృష్ణ, డా. చింతయ్య నాయుడు, హెచ్ఈ ఌ సీఈ సెల్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ప్రియాంక పాల్గొన్నారు.

## డాక్టర్ సీఎల్ వెంకట్రావు సేవలపై వెంకయ్యనాయుడు కితాబు...




**గుడ్లవల్లేరు,జూలై 31 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు ఆ పార్టీకి చేస్తున్న సేవలతో పాటు లక్షలాది మంది పేదలకు చేస్తున్న వైద్య సేవలను కొనియాడుతూ భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కితాబును ఇచ్చారు. వెంకయ్యనాయుడు స్వగ్రామం గన్నవరం మండలం ఆత్కూరులో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ వెంకట్రావు సేవలను కొనియాడుతూ దుశ్శాలువాతో వెంకయ్యనాయుడు సన్మానించారు. డాక్టర్ సీఎల్ పేదలకు చేస్తున్న సేవలతో బీజేపీ అభివద్ధికి మేలు చేకూరుతుందని వెంకయ్యనాయుడు కొనియాడారు. దేశ రాజకీయాల్లోనే మొదటి వరుసలో ఉండే రాజకీయ భీష్ముడు వెంకయ్యనాయుడు వంటివారు తనను సన్మానించటంతో పార్టీతో పాటు పేదలకు అందించే సేవలపై మరింత బాధ్యత పెరిగిందని డాక్టర్ సీఎల్ కతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు పాపయ్య ఉన్నారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు పిన్నెంటి రత్తయ్య



**కృత్తివెన్ను,జూలై 31 (వార్తాప్రభ) :** మండల ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచి నీటిని అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య, కూనసాని అశోక్ యాదంరెడ్డి కొండ అన్నారు. శుక్రవారం తెలుగుదేశం నాయకులతో కలిసి సీతనపల్లి వద్ద ఉన్న మెగా రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలించారు. ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తు పనులను పరిశీలించారు. అలాగే మెగా రక్షిత చెరువు వద్ద తొమ్మిది మోటార్లతో నీటిని నింపుతున్న పనితీరును పరిశీలించారు ఆర్డబ్ల్యు ఏఈ నాగేశ్వరావు తో స్వయంగా మాట్లాడి పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అని, ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు తీవ్ర లినో ప్రభావంతో వర్షాభావ పరిస్తితిలు ఉన్నప్పటికి ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో పట్టిసీమ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ పట్టిసీమ ప్రాజెక్టు జీవన ఆధారం ప్రస్తుత పరిస్థితుల్లో త్రాగునీటికి సాగునీటికి పట్టిసీమ ప్రాజెక్టు మీద ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో త్రాగునీటికి ఇబ్బందులు ఉండవని అలానే పైన వర్షాలు సమ్రుద్ధి గా పడితే సాగునీరు కూడా ఇబ్బంది లేకుండా చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మలబార్ గోల్డు డైమండ్స్ తో ఈ భాగస్వామ్యం ఎంతో ప్రత్యేకమైనది. భారత క్రికెట్ దిగ్గజం బ్రాండ్ అంబాసడర్ ఎంఎస్ ధోనీ

**కాకినాడ,జూలై 31 (వార్తాప్రభ) :** మలబార్ గోల్డు డైమండ్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా ఎంఎస్ ధోనీ; 'ది రెస్పాన్సిబుల్ జ్యువెలర్' నిబద్ధతకు మరింత బలం ఈ భాగస్వామ్యం పారదర్శకత, బాధ్యతాయుత వ్యాపార విధానాలు వినియోగదారులకు ప్రాధాన్యతనిచ్చే విలువల పట్ల మలబార్ గోల్డు డైమండ్స్ నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది. టెలివిజన్, ప్రింట్, డిజిటల్, ఓ ఓ హెచ్ , సినిమా, రేడియో,రిటైల్ వేదికలతో పాటు వివిధ మాధ్యమాల్లో నిర్వహించబడనున్న మలబార్ గోల్డు డైమండ్స్ అతిపెద్ద సమగ్ర వినియోగదారుల ప్రచార కార్యక్రమాల్లో ఇదొకటి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 450కి పైగా షోరూమ్ల ద్వారా ఈ ప్రచారం వినియోగదారులను చేరుకోనుంది. న్యూఢిల్లీ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆభరణాల రిటైలర్, బాధ్యతాయుతమైన జ్యువెలర్ అయిన మలబార్ గోల్డు అండ్ డైమండ్స్, భారత క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీని తన బ్రాండు అంబాసిడర్ గా నియమించినట్లు నేడు ప్రకటించింది. ఈ దీర్ఘకాలిక భాగస్వామ్యం, ఆభరణాల విక్రయాన్ని మించి బాధ్యతను ప్రతిబింబించే బ్రాండు తత్వమైన 'ది రెస్పాన్సిబుల్ జ్యువెలర్' చుట్టూ నిర్మితమైంది. ప్రస్తుతం వినియోగదారులు పారదర్శకత, నిజాయితీ, నమ్మకానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో, మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ తన వ్యాపార వ్యవస్థలోని ప్రతి దశలో బాధ్యతాయ–ుతమైన విధానాలకు తన కట్టుబాటును మరింత బలోపేతం చేస్తోంది. ది రిస్పాన్సిబుల్ జువెలర్ అనేది ఆభరణాల విలువశ్రేణి అంతటా బాధ్యతాయుత వ్యాపార పద్ధతుల పట్ల మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ దీర్ఘకాలిక నిబద్ధత. ఇది నైతికంగా సేకరించిన ముడిసరుకు, విశ్వసనీయ నాణ్యత, పారదర్శక ధరలు, బాధ్యతాయుత తయారీ, కస్టమర్ – ఫస్ట్ విధానాల పట్ల బ్రాండ్ దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది; ప్రతి ఆభరణాల కొనుగోలుకు నమ్మకం, జవాబుదారీతనం, విశ్వాసం,అన్ని భాగస్వాముల పట్ల బాధ్యత ఉండాలనే దాని విశ్వాసాన్ని మరోసారి పునరుద్ఘాటిస్తుంది. ఈ నిబద్ధతకు 'మలబార్ ప్రామిసెస్' రూపకల్పన ద్వారా కార్యరూపం దాల్చింది. ఇది వినియోగదారులకు ప్రాధాన్యతనిచ్చే సమగ్ర హామీల వ్యవస్థ. ఇందులో 100% బి ఐ ఎస్ హాల్మార్క్ ఆభరణాలు, ప్రతి సహజ వజ్రానికి 28 నాణ్యతా పరీక్షలు, ఎలాంటి దాగి ఉన్న ఛార్జీలు




లేకుండా పారదర్శక ధరల విధానం, హామీతో కూడిన బైబ్యాక్, జీవితకాల నిర్వహణ, ఉచిత బీమా, అత్యుత్తమ విలువ కలిగిన ఎక్స్చేంజ్ కార్యక్రమాలు, బాధ్యతాయుత సోర్సింగ్ విధానాలు ఉన్నాయి. వీటి ద్వారా వినియోగదారులు పూర్తి విశ్వాసంతో ప్రతి కొనుగోలు నిర్ణయం తీసుకోగలుగుతారు. భారతదేశంలో అత్యంత క్రీడా ప్రముఖుల్లో ఒకరైన ఎంఎస్ ధోనీ, అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో భారత జట్టును ఐసి.సి. నిర్వహించే మూడు వైట్–బాల్ టోర్నమెంట్లలోనూ విజేతగా నిలిపిన ఏకైక కెప్టెన్. నిజాయితీ, స్థిరత్వం, వినయానికి ప్రతీకగా నిలిచిన ఆయన, 1993లో స్థాపించబడినప్పటి నుంచి గత 33 సంవత్సరాలుగా మలబార్ గోల్డు డైమండ్సు నిర్వచిస్తున్న విలువలకు ప్రతిరూపంగా నిలుస్తున్నారు. ఈ ప్రచారం మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ నిర్వహిస్తున్న అతిపెద్ద సమగ్ర వినియోగదారుల ప్రచార కార్యక్రమాల్లో ఒకటిగా ఉండనుంది. ఇది టెలివిజన్, ప్రింట్, డిజిటల్, సోషల్ మీడియా, రేడియో, సినిమా, అవుట్–ఆఫ్–హోమ్ ఓ ఓ హెచ్ , రిటైల్ అనుభవాలు, సంస్థకు చెందిన స్వంత వేదికల ద్వారా అమలు చేయబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ యొక్క 450కి పైగా షోరూమ్ల ద్వారా ఈ ప్రచారం వినియోగదారులను చేరుకోనుంది. ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం. పి. అహమ్మద్ మాట్లాడుతూ:” నేటి వినియోగదారులు తాము ఎంచుకునే బ్రాండ్ల నుంచి కేవలం అత్యుత్తమ ఉత్పత్తులను మాత్రమే కాదు, ప్రతి కొనుగోలులోనూ పారదర్శకత, ప్రామాణికత, విశ్వాసాన్ని కూడా ఆశిస్తున్నారు. నైతిక వ్యాపార విధానాలు, నాణ్యత విషయంలో రాజీ లేని ప్రమాణాలు, వినియోగదారులకు ప్రాధాన్యతనిచ్చే దృక్పథం ద్వారా ఈ అంచనాలను నెరవేర్చడం ఆభరణాల పరిశ్రమ బాధ్యత అని మేము విశ్వసిస్తున్నాం. ఇదే నమ్మకం గత 33 సంవత్సరాలుగా మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ కు మార్గదర్శకంగా నిలిచింది. నేటికీ మేము తీసుకునే ప్రతి నిర్ణయానికి ఇదే పునాది. ఎంఎస్ ధోనీ తన నిజాయితీ, క్రమశిక్షణ,స్థిరమైన ప్రదర్శన ద్వారా కోట్లాది మంది గౌరవం, విశ్వాసాన్ని సంపాదించారు. ఆ విలువలు మా సంస్థ విలువలతో గాఢంగా అనుసంధానమై ఉన్నాయి. ఆయనను మలబార్ కుటుంబంలోకి ఆహ్వానించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో కలిసి ఆభరణాల కొనుగోలుపై వినియోగదారుల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, బాధ్యతాయుత వ్యాపార విధానాల పట్ల మా నిబద్ధతను మరింత బలోపేతం చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము..”ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ: నా కెరీర్ మొత్తం మీద నేను ఎప్పుడూ ఒక విషయాన్ని నమ్మాను. విశ్వాసం అనేది మాటలతో కాదు, కార్యాచరణతో స్థిరమైన కట్టుబాటుతో సంపాదించాల్సిందే. అందుకే మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తో ఈ భాగస్వామ్యం నాకు ఎంతో ప్రత్యేకమైనది. ఈ బ్రాండ్లో నన్ను అత్యంత ఆకట్టుకున్న అంశం పారదర్శకత, బాధ్యత,వినియోగదారుల విశ్వాసం పట్ల వారి అచంచల నిబద్ధత. మరింత మంది ప్రజలు ఆభరణాలను అవగాహనతో కొనుగోలు చేసి, పూర్తి విశ్వాసంతో తమ ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించే ఈ ప్రయాణంలో మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ తో కలిసి పనిచేయడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తు న్నాను. “ఈ దీర్ఘకాలిక భాగస్వామ్యం ద్వారా, మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ వినియోగదారులు కేవలం అత్యుత్తమ నైపుణ్యంతో రూపొందించిన ఆభరణాలనే కాకుండా, పారదర్శకత,బాధ్యత మరియు విశ్వాసం అనే బలమైన విలువలపై ఆధారపడిన ఆభరణాలను ఎంచుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# సంపాదకీయం

## ఉత్తరాది ఉక్కబోత...భోగాపురం మోడీకి ఊరట !

ప్రధాని నరేంద్ర మోడీ గత రెండున్నర నెలలుగా రాజకీయంగా ఒత్తిడితోని ఎదుర్కొంటున్నారు. విద్యార్థి ఉద్యమాలు అయితే రెండు నెలలకు పైగా ఢిల్లీ వేదికగా సాగాయి. జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళనలు అయితే ఉద్రిక్త వాతావరణాన్ని ఒక దశలో పెంచాయి. నేరుగా ప్రధాని నివాశం వద్దనే కాంగ్రెస్ అగ్ర నేత లోక్ సభలో అపొజిషన్ లీడర్ రాహుల్ గాంధీ అలాగే ఎంపీ ప్రియాంకా గాంధీ సహ కీలక నేతలు అంతా ధర్నా నిర్వహించడం ఈ మధ్య కాలంలో ఎవరూ చూడని అరుదైన సందర్భం. ఇక పార్లమెంట్ లో చూస్తే రోజూ చర్చ కంటే రచ్చ సాగుతోంది. పేపర్ లీకేజికి యాంటీగా బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించుకున్నా విపక్షం అయితే మోడీ సర్కార్ నే తప్పు పడుతోది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఇపుడు అమిత్ షాని కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. ఇలా వరుసగా ఒక దానిని మించి మరొకటి సంఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో మోడీకి ఆట విడుపు అన్నట్లుగా భోగాపురం ఎయిర్ పోర్టు ఓపెనింగ్ గొప్ప ఊరటను ఇస్తుంది అని అంటున్నారు.ప్రధాని మోడీ అయితే సాధారణంగా ఎన్నో కార్యక్రమాలలో పాలు పంచుకుంటారు. ఆయన దేశంలో ఉన్నపుడు అనేక కార్యక్రమాలలో కనిపిస్తారు. అయితే ఇటీవల కాలంలో ఇంత పెద్ద ఓపెనింగ్ సెర్మనీలో పాలు పంచుకోవడం మోడీకి ఇదే తొలిసారి అని అంటున్నారు. ఏకంగా నాలుగు వేల కోట్ల రూపాయల ఖర్చుతో మూడు వేల ఎకరాలలో అద్భుతంగా నిర్మించిన ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభం అన్నది దేశంలోనే ఒక కలికి తురాయి లాంటి కార్యక్రమం అని అంటున్నారు. దాంతో మోడీ రాక కోసం ఏపీ ఎంతగా ఎదురుచూస్తుందో మోడీ సైతం ఏపీకి వచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు అని అంటున్నారు. మోడీ ఈ మధ్య వరుసగా వీడియోలు చేసి ఇన్స్టాగ్రాంలో పెడుతున్నారు. అలాగే ఆయన తన భావాలను పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో పంచుకున్నారు. అయితే విద్యార్థుల ఆందోళన ముగిసిన నేపథ్యం, పేపర్ లీకేజి కి వ్యతిరేకంగా చేసిన బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందాక తొలిసారి మోడీ ఒక బహిరంగ సభలో మాట్లాడబోతున్నారు. మరి ఆయన ఏమి మాట్లాడతారు అన్న చర్చ అయితే సాగుతోంది. అంతే కాదు ఆయన ఏ రకమైన ప్రకటనలు చేస్తారు అన్నది కూడా ఆసక్తిగా అంతా చూస్తున్నారు.ఇక మోడీ అయితే ఇటీవల కాలంలో యువతను ఉద్దేశించి ఎక్కువ మాట్లాడుతున్నారు. దాంతో ఆయన వారిని ఉద్దేశించి సందేశం భోగాపురం వేదికగా ఇవ్వబోతారా అన్న చర్చ సాగుతోంది. అలాగే ఆయన ఏపీ నుంచి దేశానికి కూడా ఏమైనా చెబుతారా అన్నది కూడా ఆలోచిస్తున్నారు. తన మనసులోని భావాలను ఆయన వెల్లడించడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ఓపెనింగ్ కీలక వేదికగా భావిస్తున్నారు.ఇక దేశంలో అనేక చోట్ల విద్యార్థి ఉద్యమాలు పెద్ద ఎత్తున సాగినా ఏపీలో మాత్రం అంతా ప్రశాంతంగానే ఉంది. మరి దీనిని కూడా దృష్టిలో ఉంచుకుని మోడీ ఏపీ గురించి ఏమైనా మాట్లాడుతారా అన్నది చూడాల్సి ఉంది. అలాగే జాతీయ అంతర్జాతీయ పరిణామాల మీద కూడా ప్రధాని స్పందిస్తూ తన ప్రసంగం చేస్తారా అని కూడా చర్చ సాగుతోంది. మొత్తానికి ఆగస్టు 1వ తేదీన ఉదయం పది గంటల నుంచి మోడీ భోగాపురం ఎయిర్ పోర్టులో సందడి చేయనున్నారు. దాదాపుగా మూడు గంటల పాటు అక్కడ గడిపే మోడీ మూడు లక్షల మంది ప్రజలు హాజరయ్యే గొప్ప బహిరంగ సభ నుంచి స్పష్టంగా సూటిగానే జాతికి సందేశం ఇస్తారని అంటున్నారు. సో వెయిట్ అండ్ సీ.

## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారిద్దాం



విజయవాడ పశ్చిమ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం కర్మనగర్, కరెన్సీ నగర్, శ్రీ రామచంద్ర నగర్ ప్రాంతాల్లో బయాలజిస్ట్ సూర్యకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు, ఫాగింగ్, యాంటీ లార్వల్ ఆపరేషన్లు, ఎంఎల్ ఆయిల్ స్ప్రేయింగ్, గాంబూసియా చేపల విడుదల వంటి శాస్త్రీయ చర్యలను నిరంతరం అమలు చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా లార్వా నిర్మూలన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రతి కుటుంబం వారానికి ఒకరోజు, ముఖ్యంగా ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి ఇంటి ఆవరణలో, డాబాపై, పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వాడుకలో లేని బకెట్లు, డ్రమ్‌లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు తదితర పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలని తెలిపారు. కేవలం ఐదు నుంచి ఏడు రోజుల పాటు నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా అభివృద్ధి చెందుతుందని, ప్రతి వారం నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని గణనీయంగా నియంత్రించవచ్చని వివరించారు.మరోవైపు ప్రధాన కాలువల్లో ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో గుర్రపు డెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని తెలిపారు. దీంతో కాలువల్లో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండటంతో పాటు దోమల ఉత్పత్తి తగ్గి, వాటి ద్వారా వ్యాపించే వ్యాధులను సమర్థవంతంగా నియంత్రిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా విభాగం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో ఆయుర్వేద వైద్యా శిబిరం.



పెనుగంచిప్రోలు, జులై 31( వార్త ప్రభ ) శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద వైద్యశాల అనిగండ్లపాడు వారి ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఏర్పాటు చేసి 350 మంది భక్తులకు ఉచితముగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వై రత్న ప్రియ దర్శిని, ఆయుష్ డిపార్ట్మెంట్ అనిగండ్లపాడు, సిబ్బంది శ్రీమతి శైలజ , కృష్ణవేణి పాల్గొన్నారు.

# వ్యాపారం అంటే అమ్మకం కాదు... విశ్వాసమే అసలైన పెట్టుబడి

- వినియోగదారుడి సమస్యకు పరిష్కారమే విజయవంతమైన వ్యాపారానికి మూలం
- కెబిఎన్ కళాశాలలో 'మీట్ ద సీఈఓ' కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మురళి



విజయవాడ పశ్చిమ జులై 31:(వార్తా ప్రభ ప్రతినిధి)వ్యాపారం అనేది కేవలం ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం మాత్రమే కాదని, వినియోగదారుడి అవసరాలను లోతుగా అర్థం చేసుకుని, అతని సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించి విశ్వాసాన్ని సంపాదించడమే నిజమైన వ్యాపార విజయమని ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు మురళి పేర్కొన్నారు.కెబిఎన్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'మీట్ ద సీఈఓ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉత్పత్తి నాణ్యతతో పాటు వినియోగదారులతో దీర్ఘకాలిక విశ్వాస బంధాన్ని ఏర్పరచుకోవడం ప్రతి సంస్థకు అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఆధునిక డిజిటల్ మార్కెటింగ్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, వినియోగదారుడితో ప్రత్యక్ష సంబంధం, సేవా దృక్పథం, నమ్మకాన్ని పెంపొందించే సంప్రదాయ మార్కెటింగ్ విధానాలకు ఇప్పటికీ అపారమైన ప్రాధాన్యం ఉందన్నారు.వ్యాపార ప్రారంభ దశలో ఎదురైన సవాళ్లు, ఆర్థిక ఒత్తిళ్లు, మార్కెట్ పోటీ, వాటిని అధిగమించడానికి అనుసరించిన వ్యూహాలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతి సమస్య ఒక కొత్త అవకాశానికి నాంది పలుకుతుందని, అపజయాలను పాఠాలుగా స్వీకరించి ముందుకు సాగినవారే విజయాన్ని అందుకుంటారని అన్నారు.మార్కెట్ ధోరణులను నిరంతరం పరిశీలిస్తూ, వినియోగదారుల అభిరుచులు, అవసరాలు, ఆలోచనల్లో వస్తున్న మార్పులను ముందుగానే అంచనా వేసి వాటికి అనుగుణంగా సేవలు, ఉత్పత్తులను రూపొందించిన సంస్థలే స్థిరమైన విజయాన్ని సాధిస్తాయని పేర్కొన్నారు. వ్యాపారంలో లాభాల కంటే విశ్వాసం గొప్ప మూలధనమని, విశ్వాసం పెరిగితే లాభాలు సహజంగానే వస్తాయని వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ, విద్యార్థులకు సమయానుకూలంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు, పారిశ్రామిక నైపుణ్యాలను అందించడం ద్వారా వారు ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, ఉపాధిని కల్పించే వ్యవస్థాపకులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు.పీజీ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్ మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచన, వ్యాపార దృక్పథం పెంపొందించేందుకు కళాశాల నిరంతరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మేనేజ్మెంట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, వ్యాపార నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, విజయ రహస్యాలపై మురళితో ముఖాముఖి చర్చించారు. కార్యక్రమం విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచనలను రగిలించేలా, వ్యాపార ప్రపంచంపై విస్తృత అవగాహన కల్పించేలా సాగింది.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

విజయవాడ పశ్చిమ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మేరకు శుక్రవారం పశ్చిమ నియోజకవర్గం బుద్ధ వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో52 వ డివిజన్ నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతి ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ బుద్ధ వెంకన్న పాల్గొని పింఛన్లు , ఇళ్ల స్థలాలు, వైద్య సహాయం,ప్రభుత్వ పథకాలు,ఇతర స్థానిక సమస్యలకు సంబంధించిన అంశాలపై వినతులు స్వీకరించారు.. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ ముఖ్య లక్ష్మన్నారు .. చంద్రబాబు ఆదేశాలతో ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ సేవలు ప్రతి అర్హుడికి చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ ను పశ్చిమ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెంకన్న తెలిపారు..ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఌ పశ్చిమ నియోజకవర్గం అబ్జర్వర్ మల్లెల ఈశ్వర్,మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర చంటి,



52 వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబ, 52 వ డివిజన్ అధ్యక్షులు నల్లబిల్లి కనకారావు, గణప రాము, పాలంటి గంగాధర్, సోలంకి రాజు, చీపుళ్ళ వెంకటేశ్వరరావు, గోలి శీను,అశోక్, దేవర కళ్యాణ్, నాగోతి వెంకటేష్, రమేష్ నాయుడు, మాచర్ల నరసింహారావు, దుర్గారావు, మరియు 52 వ డివిజన్ ఏమిటి సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలకు తావులేదు

### టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్ధా వెంకన్న



విజయవాడ పశ్చిమ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా పశ్చిమలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజా పాలన చేస్తున్నారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్సీ ,టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ బుద్ధా వెంకన్న అన్నారు.. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం భవానిపురం 42 వ డివిజన్ లో శుక్రవారం విజయవంతంగా కొనసాగింది.. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, జనసేన పార్టీ 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, టీడీపీ 42 వ డివిజన్ అధ్యక్షుడు పత్తి నాగేశ్వరరావు, చల్లంరాజు వెంకట శేషయ్య ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముదిగొండ శివ, జనసేన పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ మరియు కూటమి శ్రేణులతో కలిసి బుద్ధా వెంకన్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు..రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్లే ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గం లో అవినీతి , అక్రమాలకు తావు లేకుండా, ప్రజలు కోరుకుంటున్న ప్రజా పాలనను అందిస్తున్నారన్నారువిద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తూ మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు..45 రోజులపాటు జరగనున్న ప్రజా చైతన్య కార్యక్రమంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయాలను ప్రజలకు వివరిస్తామని బుద్ధా వెంకన్న తెలిపారు.ఈ పర్యటనలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సాయి సుధాకర్, టీడీపీ రాష్ట్ర నాయకులు గుర్రం కొండ , పశ్చిమ నియోజకవర్గ బీ సీ సెల్ అధ్యక్షుడు ముదిరాజ్ శివాజీ, కూటమి నేతలు ధనేకుల వెంకట సుబ్బారావు,నేలకుర్తి వెంకట్రావు, కాకొల్లు సురేష్, స్రవంతి, సయ్యద్ అలీ,మొరబోయిన రాంబాబు, కామదేవరాజ్,అలుగుండ్ల సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

# భారత్ గ్యాస్ 10 కిలోల ఇన్ స్టంట్ గ్యాస్ సిలిండర్ల అందజేత అభినందనీయం

### భారత్ గ్యాస్ లైట్ జిప్ సిలిండర్లను ప్రారంభించిన సివిల్ సప్లై డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్ కుమార్

విజయవాడ పశ్చిమ, జులై 31: (వార్తా ప్రభ ప్రతినిధి)భారత్ గ్యాస్ 10 కిలోల ఇన్ స్టంట్ గ్యాస్ సిలిండర్లను భారత్ గ్యాస్ లైట్ జిప్ కార్యక్రమం క్రింద వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం విజయవాడ విద్యాధరపురంలోని శ్రీ భవానీ గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీహరిబాబు ఆధ్వర్యంలో శ్రీ భవాని గ్యాస్ కంపెనీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారత్ గ్యాస్ లైట్ జిప్ కార్యక్రమం కింద నూతన సిలిండర్లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత్ గ్యాస్ కంపెనీ తొలిసారిగా విజయవాడ నగరంలో ఇక్కడ ఈ సిలిండర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డుతో ఈ సిలిండర్లను తీసుకోవచ్చని, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకెళ్లడం సులభంగా ఉంటుందని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని వంటగ్యాస్ వినియోగదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. భారత్ గ్యాస్ ఏపీ స్టేట్ హెడ్ (ఐ అండ్ సి సొల్యూషన్స్) తన్మయ్ జైశ్వాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా విజయవాడ నగరంలో భారత్ గ్యాస్ లైట్ జిప్ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. తక్షణ నూతన కనెక్షన్, ఎక్స్ ప్రెస్ వేగండెలివరీతో భారతదేశపు ప్రీమియం ఎల్పిజి అనుభవం కస్టమర్లకు లభిస్తుందని చెప్పారు. ఆగస్టు 15 నాటికి దేశవ్యాప్తంగా 100 నగరాల్లో ఈ తరహా



సేవలను అందించనున్నట్లు ఆయన వివరించారు. వంటగ్యాస్ సిలిండర్ల సరఫరాలలో వేగం, విశ్వసనీయతను కోరుకునే ఉద్యోగులు, విద్యార్థులు, తాత్కాలిక నివాసితులకు ఈ పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పొందడం అత్యంత సులభమని చెప్పారు. భారత్ గ్యాస్ విజయవాడ టెరిటరీ మేనేజర్ సి.టి. వేణుగోపాల్ మాట్లాడుతూ కస్టమర్లు ఈ విధానంలో కొత్త ఎల్పిజి కనెక్షన్ ను అత్యంత వేగంగా పొందవచ్చని అన్నారు. అలాగే బుక్ చేసిన నాలుగు గంటల్లోగా సిలిండర్లను కస్టమర్లకు అందించడం జరుగుతుందన్నారు. ఈ నూతన సిలిండర్లు అతి తక్కువ బరువును కలిగి ఉంటాయని, ఆధునిక రూపురేఖలతో మెరుగైన భద్రతను ఇస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో త్వరలో వైజాగ్, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, కర్నూల్ నగరాల్లో ఈ పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, భారత్ గ్యాస్ కస్టమర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి.

### -ఎపి డబ్ల్యూజేఎఫ్, ఎపిబిజేఏ



గన్నవరం , జులై 31:(వార్తా ప్రభ ప్రతినిధి) జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గన్నవరంలో శుక్రవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీబీజేఏ సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కే.వీ. శివయ్యకు వినతిపత్రం సమర్పించారు.?ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జర్నలిస్టుల పెండింగ్ ఇళ్ల స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రతినిధులు కోరారు. అలాగే జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, ఉచిత బీమా, పెన్షన్ తో పాటు కార్మిక బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విలేకరులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక కమిషన్‌ను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై స్పందించిన తహసిల్దార్ శివయ్య... జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి. ఉదయ్ కుమార్, బ్రాడ్‌కాస్టింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. మహేష్, ఎం. సురేష్, సీనియర్ పాత్రికేయులు ఉడతా రామకృష్ణ, డి. మోహనరావు, ఎన్. ఏడుకొండలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు పోతుందనే భయం ఏ ఒక్కరికి అవసరం లేదు

### ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ విజ్ఞప్తి

గుంటూరు టౌన్ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)మన రాష్ట్రంలో సర్ ప్రక్రియలో భాగంగా బి ఎల్ ఓ లు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ పత్రాలు ఇచ్చి ,తిరిగి తీసుకునే గడువు ఈనెల 24తో ముగిసిందని, నమూన ఓటర్ల జాబితా ఆగస్టు 1వ తేదీ నుండి అందరికీ అందుబాటులోకి వస్తుందని ఆ జాబితాలో ఎవరికైనా ఓటు లేకపోతే ఆందోళన చెందవలసిన అవసరం ఏమాత్రం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నమూనా ఓటర్ లిస్టులో పేరు లేని వారికి తగిన పత్రాలతో ధ్రువీకరించి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. గత 24 సంవత్సరముల నుండి మరణించిన ఓటర్లను, రెండు చోట్ల ఓట్లు కలిగిన (డూప్లికేట్ )ఓటర్లను ,ఒక నియోజకవర్గము నుండి మరొక నియోజకవర్గముకు, రాష్ట్రముకు బదిలీ అయిన ఓటర్లను, అసలు ఆచూకీ తెలియని ఓటర్లను సర్ ప్రక్రియలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 59 వేలకు పైగాను, తూర్పు నియోజకవర్గం లో 49 వేలకు పైగాను ఓటర్లను గుర్తించి ,ఓటర్ల లిస్టు నుంచి తొలగించడం జరిగిందన్నారు. గుంటూరు జిల్లాలో సర్ ప్రక్రియ ఈ సి గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చాలా పారదర్శకంగా జరిగిందని ఇందులో ఎలాంటి అపోహలకు , అపార్థాలకు తావు లేదన్నారు. ప్రభుత్వ బిఎల్ఓ లు ,రాజకీయ పార్టీల బి ఎల్ ఏ ల సమక్షంలోనే ఆ ఓటర్లను గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. ఈ తొలగించిన ఓట్ల శాతం 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ కాని ఓట్ల శాతంతో సరిపోల్చడం జరిగిందన్నారు. చాలా స్వల్ప తేడా తప్ప పెద్ద తేడా ఏమీ లేదన్నారు. దాదాపు సరిపోయా అన్నారు. తొలగించిన వారిలో ఎవరైనా నియోజకవర్గంలో ఉంటే మళ్లీ ఫార్మ్ 6 ద్వారా ఓటును నమోదు చేసుకోవచ్చు అన్నారు. అందులో ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు .ఓటర్లందరూ తమ తమ పోలింగ్ బూత్ లలో గాని ,రాజకీయ పార్టీల కార్యాలయంలలో గాని తమ ఓటు హక్కును ధ్రువీకరించుకోవాలని డాక్టర్ టి. సేవ కుమార్ ఆ ప్రకటనలో కోరారు .

# 46 వ డివిజన్ సీనియర్ తెదేపా నాయకులు

### గుర్రంకొండ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



విజయవాడ పశ్చిమ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త రత్నావత్ కోటేశ్వరరావు అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు తెదేపా నాయకులు 10.000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం లంబాడి పేట శీతల అమ్మవారి బోనాల సంబరానికి 10.000 వేల రూపాయలు ఆర్థిక సాయాన్నితెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ బుద్ధ వెంకన్న అందించారు.ఈ కార్యక్రమంలోవడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ,పశ్చిమ నియోజకవర్గం అబ్జర్వర్ మల్లెపువ్వు ఈశ్వర్ ,కాజా,పోతినేడి లోకేష్ , దానాల శ్రీను ,శ్రీను నాయక్, పీతల హరి, తదితరులు పాల్గొన్నారు.

# "సుజనా ఫౌండేషన్" ఆధ్వర్యంలో గర్భిణీలకు హెల్త్ స్క్రీనింగ్.





విజయవాడ పశ్చిమ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)మహిళలకు ఆరోగ్య భరోసా కల్పించే దిశగా విజయవాడ , పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు.. ఎమ్మెల్యే ఆధ్వర్యంలోని "సుజనా ఫౌండేషన్" నేతృత్వంలో గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేకంగా ఉచిత గుండె పరీక్షలు మరియు మాటర్నల్ కార్డియాక్ రిస్క్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా అందించడానికి సిద్ధమయ్యారు..పశ్చిమంలో ,ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి విడతల వారీగా ఉచిత ఆరోగ్య శిబిరాలను మరియు గర్భాశయ కాన్సర్ స్క్రీనింగ్ లను ఉచితంగా నిర్వహిస్తూ ఒక భారీ వైద్య విప్లవానికి నాంది పలికిన ఎమ్మెల్యే సుజనా చౌదరి మరో బృహత్తర కార్యక్రమం ద్వారా తల్లి మరియు పిల్లల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు.. ఈ ఉచిత హెల్త్ స్క్రీనింగ్ ల ద్వారా మహిళల గర్భధారణ సమయంలో వచ్చే గుండె జబ్బులు ముందుగానే గుర్తించి ప్రాణాంతక సమస్యలను నివారించడం సాధ్యమవుతుంది..పేద మహిళల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని , ఎటువంటి ఖర్చు లేకుండా అత్యాధునిక డయాగ్నస్టిక్ సేవలను వారి ముంగిటకే చేర్చాలని "సుజనా ఫౌండేషన్" లక్ష్యంగా పెట్టుకుంది.. గర్భిణీ స్త్రీల కోసం మొట్టమొదటిసారి ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం , చిట్టినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని )మరియు సహచర ఎమ్మెల్యేలు, ఎన్డీయే కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే సుజనా చౌదరి నేడు లాంఛనంగా ప్రారంభిస్తారని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం తెలియజేసింది..రానున్న రోజుల్లో ఈ హెల్త్ చెకప్స్ ను మరిన్ని ప్రాంతాలకు విస్తరించే దిశగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రణాళికలు సిద్ధం చేశారు.. మహిళలు, గర్భిణీ స్త్రీలు స్థానిక ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం తెలియజేసింది.

# చంద్రగిరి ఓటర్ల జాబితా విడుదల... 92 వేల మంది వివరాలపై ప్రత్యేక దృష్టి

**- ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ**
**- అక్టోబర్ 3న తుది జాబితా ప్రచురణ**



**చంద్రగిరి, జూలై 31:(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను అధికారులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్డీవో రామమోహన్, తహశీల్దార్ అమరేశ్వరి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఆగస్టు 1 నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సవరణల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అందిన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించి సెప్టెంబర్ 28వ తేదీలోగా పరిష్కరిస్తామని, అనంతరం అక్టోబర్ 3వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం మొత్తం 2,63,522 మంది ఓటర్లు ఉన్నారని అధికారులు తెలిపారు. వీరిలో 1,27,030 మంది పురుషులు, 1,36,465 మంది మహిళలు, 27 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. అదనంగా 344 మంది సర్వీస్ ఓటర్లు కూడా నమోదై ఉన్నట్లు వెల్లడించారు.నియోజకవర్గంలో ప్రస్తుతం మొత్తం 358 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియ అనంతరం 40 పోలింగ్ కేంద్రాలు తగ్గినట్లు అధికారులు తెలిపారు.ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా నో-మ్యాపింగ్ కింద ఉన్న 50,866 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే సుమారు 18 రకాల లాజికల్ వ్యత్యాసాలు ఉన్న 41,754 మంది ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో దాదాపు 92 వేల మంది ఓటర్ల వివరాలను సేకరించి జాబితాను నవీకరించే ప్రక్రియ చేపడుతున్నామని చెప్పారు.మండలాల వారీగా పరిశీలిస్తే, తిరుపతి రూరల్ మండలంలో అత్యధికంగా 99,141 మంది ఓటర్లు ఉండగా, తిరుపతి అర్బన్ (పార్ట్) పరిధిలో అత్యల్పంగా 16,518 మంది ఓటర్లు నమోదయ్యారని అధికారులు వివరించారు.అర్హత ఉన్న ప్రతి పౌరుడు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా లోపాలు లేదా మార్పులు ఉంటే నిర్దేశిత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో రామమోహన్, తహశీల్దార్ అమరేశ్వరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## "మన డబ్బులు -మన లెక్కలు" యాప్‌పై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మెప్మా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "మన డబ్బులు -- మన లెక్కలు" మొబైల్ యాప్‌పై స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) మహిళలకు అవగాహన కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్‌లో కనకమేడల కళ్యాణ మండపంలో అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మెప్మా స్టేట్ మిషన్ కో-ఆర్డినేటర్ జి. వెంకట నారాయణ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు "మన డబ్బులు -- మన లెక్కలు" యాప్‌ను మెప్మా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సంఘాల ఆదాయం, వ్యయం, పొదుపు, రుణాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభిస్తుందని తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు యాప్‌ను వినియోగించి డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం నిర్వహించిన అవగాహన ర్యాలీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని డిజిటల్ ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, పారదర్శక లెక్కల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీడీఓ ఉమామహేశ్వరి, టీఈ శేఖర్, టీఈ నాగేంద్ర, కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సి ఓలు), రిసోర్స్ పర్సన్లు (ఆర్ పి లు), స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షణ కన్వీనర్ల బాధ్యత

**గ్రామ ధార్మిక సమితులను బలోపేతం చేయాలి: రాష్ట్ర ప్రముఖ్ కొండారెడ్డి:-**





**చెరుకుపల్లి మండలం జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వార్తా ప్రభ ప్రతినిధిసమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా సమావేశం చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫౌండేషన్ రాష్ట్ర ప్రముఖ్ కొండారెడ్డి మాట్లాడుతూ కన్వీనర్లు గా మీ బాధ్యత మండలంలో హిందూ ధర్మంపై అవగాహన పెంచుతూ ప్రతి గ్రామం లో గ్రామ ధార్మిక సమితి 22 మంది సభ్యులతో అర్చకులు కుల పెద్దలు పురోహితులు ధార్మిక రంగ ప్రముఖులు భజన గురువులు దేవాలయ కమిటీ సభ్యులు తో ఏర్పాటు చేసుకొని మన సంస్థ కార్యక్రమాలైనా సత్సంగం సామూహిక హారతులు వారం వారం భజనలు జరిగే విధంగా చూస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని వారు సందేశం ఇచ్చారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో ఎస్టి ఎస్సి మత్స్యకార వాడలలో 820 దేవాలయాలు నిర్మాణాలు చేసి ఏ కులస్తుల కైతే దేవాలయాలు నిర్మించాము ఆ కులస్తులనే టీటీడీ ద్వారా అర్చక శిక్షణ ఇప్పించి వారిని అర్చకులుగా అప్పాయింట్ చేసి 5000 గౌరవ వేతనం ఇప్పించటం జరుగుతుందని తద్వారా ఆ కాలనీలో హిందూ ధర్మం చక్కగా వర్ధిల్లుతుందని అన్నారు. కావున హిందువులందరూ కులభేదాలు లేని హిందూ ధర్మం కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెద్దలు పొన్నపల్లి సత్యనారాయణ రాయపూడి అంకమ్మ చౌదరి, బొలగాని విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ,ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ, తులసి రాజేష్, దండుప్రోలు వెంకట్రావు, సూరిబాబు, అంకమ్మరావు, రాముడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగుల భద్రతే లక్ష్యం..

## ఎస్వీ వైద్య కళాశాలలో ఫార్మకోవిజిలెన్స్‌పై ప్రత్యేక శిక్షణ





**తిరుపతి, జూలై 31:(వార్తా ప్రభ ప్రతినిధి):** రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఫార్మకోవిజిలెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు అన్నారు. శుక్రవారం ఎస్వీ వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోహర్ పర్యవేక్షణలో ఇండియన్ ఫార్మకోవిజిలెన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వైద్య, దంత, ఫార్మసీ విద్యార్థుల కోసం ఒకరోజు నిరంతర వైద్య విద్య (సీఎంఈ) కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ జి. రవి ప్రభు మాట్లాడుతూ, ఫార్మకోవిజిలెన్స్ అనేది కేవలం ఒక విధానం కాదని, రోగుల భద్రతను కాపాడుతూ ఔషధాల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా మార్చే కీలక వ్యవస్థ అని పేర్కొన్నారు. మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను గుర్తించడం, వాటిని నివారించడం, రోగులకు సురక్షితమైన చికిత్స అందించడం వంటి అంశాల్లో ఫార్మకాలజీ విభాగం కీలక బాధ్యత నిర్వహిస్తోందని వివరించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా వైద్య సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని, ముఖ్యంగా పేద రోగులకు ఉత్తమ వైద్యం అందించేందుకు ఇవి దోహదపడతాయని చెప్పారు.ఈ నిరంతర వైద్య విద్య కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన సుమారు 250 మంది వైద్య, దంత, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. ఫార్మకోవిజిలెన్స్‌లో అనుసరించాల్సిన ప్రమాణాలు, ఔషధాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దుష్ప్రభావాల గుర్తింపు, నివేదికల సమర్పణ, రోగి భద్రతకు సంబంధించిన ఆధునిక విధానాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తమ భవిష్యత్ వైద్య సేవల్లో ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్. మూర్తి, డాక్టర్ ఎ.ఎస్. కిరీటి, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ ఉప్ప భారతి, ప్రొఫెసర్ వై. లక్ష్మి, డాక్టర్ వీరశేఖర్, ఫార్మకాలజీ విభాగ అధ్యాపకులు, ఫార్మకోవిజిలెన్స్ సమన్వయకర్త రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, పీఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ధర్నాలో ఉద్రిక్తత.. పోలీసులకు గాయాలు



**మచిలీపట్నం జూలై 31:(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలో అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించిన ధర్నా ఉద్రిక్తంగా మారింది. తమ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు ర్యాలీగా బయలుదేరిన వందలాదిమంది అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు పోలీసు సిబ్బంది గాయపడగా, ఇంటెలిజెన్స్ ఎస్ఐ నాగేశ్వరరావు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయనను వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు.అలానే తోపులాటలో పెడన పోలీస్ స్టేషన్‌కు చెందిన జానీ భాషా బొటనవేలు కు గాయమై రక్తస్రావం జరిగింది, మహిళా పోలీసు సిబ్బంది లిల్లీ పుష్పతేజ, చాందిని, హోంగార్డు రత్నకుమారి కూడా గాయపడ్డారు. గాయపడిన వారందరికీ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు చికిత్స అందించారు.

## ఆంధ్రప్రదేశ్ లో "గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ"ని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**కర్నూలు, జూలై 31:(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ 1ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ తో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్‌తో విప్లవాత్మకమార్పులు




**విజయవాడ పశ్చిమ జులై 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాంకేతిక రంగంలో క్వాంటమ్ కంప్యూటింగ్‌తో విప్లవాత్మకమైన మార్పులు కలగనున్నాయని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ డీవీ రమణ అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎస్ఐ స్టూడెంట్ చాప్టర్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ డీవీ రమణ 'క్వాంటమ్ కంప్యూటింగ్ -- ఫ్రమ్ క్లాసికల్ బిట్స్ టూ క్వాంటమ్ క్యూబిట్స్' అంశంపై ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌తో భవిష్యత్‌లో సైబర్ సెక్యూరిటీ, ఆరోగ్యరంగం, బ్యాంకింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శాస్త్రీయ పరిశోధనలు వంటి రంగాల్లో అనేక మార్పులు తీసుకురావటానికి అవకాశముంటుందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌లో విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. కొత్తగా ప్రారంభించిన సీఎస్ఐ చాప్టర్ ద్వారా విద్యార్థుల వర్క్‌షాప్‌లు, సదస్సులు, హ్యాకథన్‌లు, కోడింగ్ పోటీలు, పరిశ్రమ నిపుణులతో పరస్పర చర్చలు తదితర కార్యక్రమాలు నిర్వహించటానికి అవకాశముంటుందన్నారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు వారివారి రంగాల్లో మరింత రాణించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్, విభాగాధిపతులు డాక్టర్ డీ దుర్గాప్రసాద్, బీ హనుమంతరావు, డాక్టర్ పీ శిల్పా తదితరులు పాల్గొన్నారు.

## శనగపాడు గ్రామం లో "సివిల్ రైట్ డే"



**పెనుగంచిప్రోలు, జు లై 31( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు గ్రామం లో ని సచివాలయం లో శుక్రవారం సివిల్ రైట్ డే కార్యక్రమాని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కళ్యాణి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ లకు సంబదించిన ఏ మై నా సమస్యలు ఉంటే తమ దృష్టి కీ తేవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ హాలీం, వీఆర్వో హారిక, పెనుగంచిప్రోలు ఎస్ ఐ -2 నాగేశ్వర రావు, మరియు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్కీమ్ వర్కర్లతో కలెక్టరేట్ ముట్టడి యత్నం.!

**కనీస వేతనాలు, బకాయిల చెల్లింపుకు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ధర్నా.!**
**కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం.!**
**డీఆర్వోకు వినతిపత్రం సమర్పణ.**



**మచిలీపట్నం జూలై 31:(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శుక్రవారం స్కీమ్ వర్కర్ల ఆందోళన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సీఐటీయూ ఆధ్వర్యంలో వెలుగు విఓఏలు, మెప్మా, అంగన్‌వాడీ తదితర స్కీమ్ వర్కర్లు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేస్తూ పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కలెక్టరేట్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**ఏడు సంవత్సరాలుగా వేతనాల పెంపు లేదు:**వెలుగు విఓఏలకు గత ఏడు సంవత్సరాలుగా వేతనాల పెంపు జరగలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 28 వేల మంది విఓఏలు పొదుపు సంఘాల మహిళలకు నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి ప్రాథమిక హక్కులు ఇప్పటికీ దక్కలేదని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించి, కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**బకాయిలు వెంటనే విడుదల చేయాలి:**విఓఏలకు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని, స్త్రీనిధి ఇన్సెంటివ్‌ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. హెచ్‌ఆర్పీ పాలసీ అమలు చేయడంతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్, సిమ్ కార్డు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**పొదుపు మహిళలకు న్యాయం చేయాలి:**స్వావలంబన, అభయహస్తం, మహిళా మార్ట్ పథకాల కింద పొదుపు మహిళలు చెల్లించిన పెట్టుబడులను తిరిగి చెల్లించాలని స్కీమ్ వర్కర్లు డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీ మేరకు పొదుపు సంఘాల మహిళలకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీ రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**స్కీమ్ వర్కర్ల ఐక్య పోరాటం:**వెలుగు, మెప్మా, అంగన్‌వాడీ తదితర విభాగాలకు చెందిన స్కీమ్ వర్కర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తున్నామని తెలిపారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, బకాయిల చెల్లింపు, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**డీఆర్వోకు వినతిపత్రం:**ధర్నా అనంతరం స్కీమ్ వర్కర్ల ప్రతినిధులు కృష్ణా జిల్లా డీఆర్వోకు వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యలను అత్యవసరంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం త్వరగా స్పందించి హామీలను అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నిరసన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది..

## ఊరు అంకమ్మ అమ్మ వారికి సహస్ర ఘట్టాభిషేకం......





**పెనుగంచిప్రోలు, జు లై 31( వార్త ప్రభ )**శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నందు శ్రీయుత కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ , గొల్లపూడి వారి ఉత్తర్వులను అనుసరించి లోక కళ్యాణార్థం వరుణ జపము, రుద్ర హోమం, ఘట్టాభిషేకములలో భాగంగా రెండవ రోజు కార్యక్రమములో శుక్రవారము శ్రీ ఉన్నవారు అంకమ్మ అమ్మవారికి(రాతి అంకమ్మ వారికి )సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో ఆలయ ప్రధాన అర్చకులు, మర్రె బోయిన గోపి బాబు,పురోహితులు శివరామ్ బోట్ల ఆంజినేయ శాస్త్రి వేదపండితులు,కిరణ్ శర్మ ఆలయ సూపర్ డెంట్రాజు సత్యనారాయణ, ఏ ఈ రాజు నవీన్, ఎన్. వెంకటేశ్వర రావు, సిబ్బంది మరియు పూజారులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## అనిగండ్లపాడు గ్రామంలో పైప్‌లైన్ లీకేజీ.

**నాలుగు రోజులుగా పట్టించుకోని అధికారులు**



**పెనుగంచిప్రోలు, జులై 31( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో రెవెన్యూ కార్యాలయం ఎదురుగా తాగునీటి పైప్‌లైన్ లీకేజీ గత నాలుగు రోజులుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లీకేజీ కారణంగా విలువైన తాగునీరు వృథా అవుతుండటంతో పాటు రోడ్డుపై నీరు నిల్వ ఉండి బురదమయంగా మారింది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీని వెంటనే మరమ్మతు చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు..

# విద్యార్థుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● బాలుర వసతిగృహంలో మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ,జూలై 31 (వార్తాప్రభ) :** స్థానిక అశోక్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహంలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థుల మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నివసిస్తున్న 63 మంది విద్యార్థులకు స్వెట్టర్, నైట్ డ్రెస్, బ్లాంకెట్, టర్కీ టవల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి కోసం రూ. కోటి నిధులు కేటాయించి మరమ్మత్తు పనులను పూర్తి చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతి, విద్యా వాతావరణం కల్పించామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ సదుపాయాల పట్ల ఆనందం వ్యక్తం చేసిన వసతి గృహ విద్యార్థులు, తమకు అవసరమైన మెటీరియల్‌తో పాటు వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సిబ్బంది, కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణ కోసం శ్రీ గాయత్రీ అమ్మవారికి విశేష పూజలు



**మచిలీపట్నం,జూలై 31 (వార్తాప్రభ) :** ఆషాఢ శుక్రవారం సందర్భంగా విశ్వ హిందూ పరిషత్, కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో మచిలీపట్నం గొడుగుపేటలోని శ్రీ గాయత్రీ అమ్మవారి ఆలయంలో శ్రీ విశేష పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలో శాంతి సౌభ్రాతృత్వం ప్రజల ఆయురారోగ్యాలు సుభిక్షం సనాతన ధర్మ పరిరక్షణ లోకక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం దూళిపాల రాము వార్డు ఇన్‌చార్జి కట్టా అంజిబాబు పామర్తి ధర్మారావు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ జిల్లా ప్రభారి పి.వి.ఎస్. నాయుడు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ అర్చకులు నిర్వాహకులు భక్తులు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని ధార్మిక విలువలను మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో' సర్ 'డ్రాఫ్ట్ రూల్ పబ్లికేషన్ అభ్యంతరాలు ఉంటే తెలపాలని సూచన..



**అవనిగడ్డ,జూలై 31 (వార్తాప్రభ) :** పోలింగ్ కేంద్రాల్లో సర్ డ్రాఫ్ట్ రూల్ పబ్లికేషన్ చేశారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఎన్నికల అధికారులు చేపట్టిన సర్ కార్యక్రమం అనంతరం తుది జాబితాను నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఆయా బిఎల్‌ఓలు ప్రదర్శించారు. ప్రదర్శించిన ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి పరిష్కారం చూపడం జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. డ్రాఫ్ట్ రూల్ పబ్లికేషన్ కు సంబంధించిన తుది జాబితాలను తహశీల్దార్ కార్యాలయాలలో ఆయా బిఎల్‌ఓలకు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ అవనిగడ్డ శ్రీనివాసరావు అందించారు. చల్లపల్లి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శీలం నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్ పి.యోచిత , విఆర్ఓ పెనుమూడి వెంకటేశ్వరరావు లతో పాటు బిఎల్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు అన్నవరము విద్యార్థి...



**ఏలూరుజిల్లా నూజివీడు,జూలై 31 (వార్తాప్రభ) :** నియోజకవర్గస్థాయి అమరావతి చాంఫియన్ షిప్ లో భాగంగా ఈరోజు యస్.ఆర్.ఆర్. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నూజివీడు లో జరిగిన నియోజకవర్గ సెలక్షన్స్ లో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అన్నవరం విద్యార్థి చెప్పల. బాలరాజు సెలెక్ట్ అయినాడని ఫిజికల్ డైరక్టర్ పి.రవీంద్ర తెలిపారు. గత సంవత్సరము కూడా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నరసాపురంలో జరిగిన డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ లో వాలీబాల్ ఆటలో సెలెక్ట్ అయినాడని తెలిపారు. నూజివీడునియోజక వర్గములో సెలెక్ట్ అయిన ఈ క్రీడాకారుడు జిల్లాస్థాయి లో పాల్గొంటారని నియోజకవర్గ ఇంచార్జి అన్నామణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ పాల్గొని క్రీడాకారుడును అభినందించారు.

# కూటమి హయాంలో 7 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పంపిణీ





**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** కష్టాల్లో ఉన్న ప్రజలకు సహాయంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 33 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ. 19లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే ఇప్పటివరకు 7 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతేకాదు కోట్లాది రూపాయల ఎల్ఓసిలు కూడా మంజూరు చేయించామని ఎమ్మెల్యే రాము చెప్పారు. అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. చెక్కులు పంపిణీ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు లు గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పవతి, మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్, గుత్తా చంటి, చేకూరు జగన్మోహన్రావు, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, దేవరపల్లి కోటి, నిరంజన్, పిల్లా సాల్మన్ రాజు, మధుర బోయిన సీతయ్య, వంగపండు ఆదినారాయణ, సయ్యద్ మున్వర్, అందుగుల ఏసుపాదం, దారపు రెడ్డి మనీశ్వరరావు, వేసపోగు ఇమ్మానుయేలు, గూడపాటి ప్రశాంతి, మసుముక్కు వేణు, అడుసుమిల్లి శ్రీనివాస్, పైడిముక్కల వంశీ, ఉప్పల వెంకటేశ్వరరావు, రెడ్డి షణ్ముఖ, పిల్ల సాల్మన్ రాజు, గొర్ల శ్రీలక్ష్మి, పంచమర్తి శ్రీనివాసరావు.. జనసేన నాయకులు సాయన రాజేష్, షేక్ నాగూర్ భాష, షేక్ మాహబుబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# కమోడిటీస్ మార్కెట్ల ప్రాథమిక అంశాలు'పై వర్క్ షాప్



**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఎం.బి.ఎ. డిపార్టుమెంటు ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహనను పెంపొందించడం మరియు కమోడిటీస్ మార్కెట్లపై ప్రాథమిక జ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన 'కమోడిటీస్ మార్కెట్ల ప్రాథమిక అంశాలు' అనే రెండు రోజుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సెబి గుర్తింపు పొందిన శిక్షకుడు డాక్టర్ శ్రీనివాస రావు సీతలపు అసోసియేట్ ప్రొఫెసర్ గుంటూరు టి.జె.పి.ఎస్. కళాశాల నుంచి విచ్చేశారు. ఈయన మాట్లాడుతూ కమోడిటీస్ మార్కెట్ల ప్రాముఖ్యత, కమోడిటీ ఎక్స్ఛేంజ్‌ల పని విధానం, ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్ ట్రేడింగ్, ధరల నిర్ణయం, రిస్క్ మేనేజ్‌మెంట్, హెడ్జింగ్, మార్కెట్ నియంత్రణ వ్యవస్థ వంటి అంశాలను సవివరంగా వివరించారు. ప్రాక్టికల్ డెమోలు, కేస్ స్టడీలు, పరస్పర చర్చల ద్వారా పాల్గొనేవారికి కమోడిటీస్ మార్కెట్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. ముగింపు సమావేశంలో నేటి ఆర్థిక వ్యవస్థలో కమోడిటీస్ మార్కెట్లపై అవగాహన ఎంతో అవసరమని వక్తలు పేర్కొన్నారు. ఈ రెండు రోజుల శిక్షణ ద్వారా తమకు ఉపయోగకరమైన విజ్ఞానం లభించిందని విద్యార్థిని, విద్యార్థులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ ద్వారకా సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..





**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** నేటితో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా ముగిశాయి. ఆఖరి రోజున రమ్య రెడ్డి ఆధ్వర్యంలో భజన కార్యక్రమము అద్భుతంగా జరిగింది. దండమూడి జయలక్ష్మి ఢిల్లీశ్వరరావు, నాగేశ్వరమ్మ, దుగ్గిరాల కృష్ణారావు, అరుణ, వెంకటలక్ష్మి అరుణ, వారిని సన్మానించడం జరిగినది. బాబా వారి పూజాభిషేకాలు కొనసాగి ఉధ్వాసన, స్వస్తి కూడా చెప్పడం జరిగినది. మరీదు శ్రీనివాసరావు కుమార్తె నాట్య కళాకారిణి చిరంజీవి, జైన్య 22వ పుట్టినరోజు కూడా బాబా వారి సమక్షంలో చేయడం జరిగింది. భాగవతము పారాయణం చేసిన బృందానికి ఉమాదేవికి ద్వారకా సాయి సేవా సమితి కార్యవర్గము సన్మానం చేయడం జరిగినది. ఈరోజు అన్నదానము శ్రీ ద్వారకా సాయి సేవా సమితి 1500 మందికి చేయడం జరిగినది. రాంబాబు, జోగా నాగేశ్వరరావు, మోహన్ రావు దంపతులు, నారాయణ రెడ్డి, వీరశేఖర రావు, చింతలూరు సత్యనారాయణ,నళీని, మరడాని వెంకటేశ్వరరావు, శ్రీ ద్వారకా సాయి సేవా సమితి కార్యవర్గం మొత్తం ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించినది. ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి. వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, సెక్రటరీ డి నారాయణమూర్తి, అన్న దాన కన్వీనర్ సురా బత్తుల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనతా వారధి ప్రజా సమస్యల వేదికలో చిలుకూరి రాంకుమార్



**రౌతులపూడి,జూలై 31 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు పూర్వ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్ అధ్యక్షతన ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతా వారధి అనే సమస్యల పరిష్కార వేదికలో ముఖ్య అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి ఆయాగ్రామ ప్రజా సమస్యలపై ప్రజలు తమ తమ సమస్యలను ఆర్జీల రూపంలో స్వీకరించారు. అనంతరం రామ్ కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతా వారధిలో భాగంగా ఆంధ్రాలో మూడు పార్టీల కలయికతో ఏర్పడి మూడు సంవత్సరాల జరుగుతున్నందున ఎటువంటి సమస్య అయినా బిజెపి కార్యాలయంలో ప్రజా సమస్యలను ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆర్జీల రూపంలో తీసుకొని ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుం దన్నారు. కొంతమంది లేనిపోని విషయాలు జోక్యం చేసుకొని టిడిపి నాయకులు కొంతమంది విచ్చలవిడిగా ప్రవర్తించి ఈ మండలాన్ని అభాసుపాలు అయ్యే విధంగా ప్రవర్తించడం జరుగుతుందని, అది మంచిది కాదని రాబోయే రోజుల్లో ఈ విధానాన్ని కొనసాగాలంటే ఆ నాయకులు ఎన్డీఏతో కలిసికట్టుగా పనిచేసే ఆలోచన ఉండాలని తెలిపారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి ఈనెల 19వ తేదీన జల్దాం ఎస్ టి దర్బార్ కు వచ్చినటువంటి వారికి అనేక సమస్యలపై ప్రజలు తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరు కాకుండా నన్ను పోలీసులు అడ్డుకోవడం జరిగిందని మీకు అందరికీ తెలిసిన విషయమే ఆ విషయంలో ప్రభుత్వం దృష్టికి, బిజెపి పెద్దలకు తెలియ చేయడం జరిగిందని తొందర్లోనే విషయాలను మీ పాత్రికేయుల ద్వారా తెలియ చేస్తానని తెలిపారు. అలాగే ఈ మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రజా సమస్యలపై నేను పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి భాజపా కార్యకర్తలు యామన దొర, చిట్రా పాపారావు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి చాంపియన్‌షిప్ ఆటల పోటీలు...

● యస్.ఆర్.ఆర్. జిల్లాపరిషత్ హైస్కూల్ లో ఈ రోజు నియోజకవర్గస్థాయి ఖో ఖో, చెస్ సెలక్షన్స్..



**ఏలూరుజిల్లా నూజివీడు,జూలై 31 (వార్తాప్రభ) :** ఏలూరుజిల్లా నూజివీడు మండలము యస్.ఆర్.ఆర్. జిల్లాహైస్కూల్ లో అమరావతి చాంఫియన్ షిప్ లోభాగంగా ఖో ఖో కోర్టు ను నూజివీడుమండల విద్యాశాఖాధికారి దేవవరప్రసాద్ ప్రారంభించారు. తదనంతరం క్రీడాకారులనుపరిచయం చేసుకొనుట జరిగినది. కొంచెంసేపు క్రీడాకారులతో ఆడి ఉత్తేజపరిచారు. మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గస్థాయి లో సెలక్ట్ అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో మంచిపేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. ప్రధానోపాధ్యాయుని పుష్పలత మాట్లాడుతూ పాఠశాల తరుపున క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ఐదురోజులుమాదగ్గరజరగటం చాలా సంతోషముగా ఉందని, ప్రభుత్వము వారు ఏ కార్యక్రమము తలపెట్టినా విజయ వంతంగా నిర్వహిస్తామని తెలిపారు. నియోజక వర్గ వ్యాయామ ఉపాధ్యాయులందరూ భాధ్యతగా తమ విధులను నిర్వహించారని,మీ అందరికి మాపాఠశాల విద్యా కుటుంబము తరుపున ధన్యవాదములు తెల్పు కుంటున్నా ము. మాస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయునులు అన్నామ ణి, లక్ష్మిని ప్రత్యేకముగా అభినందించారు. ఈరోజు ఖోఖో అండర్ 17,అండర్ 23క్రీడాకారులకు సెలక్షన్స్ నిర్వహించామని నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జి అన్నామణి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమములో వ్యాయామ ఉపాధ్యాయలు నాగరాజు, లక్ష్మి, బాలబాస్కర్, రవీంద్ర,సుగుణ రావు, శివ నాగేంద్రం, సుకుమార్,ఆలీఖాన్, వనజ, స్వప్న, నాగేశ్వరరావు, రాణి, సరళ, ప్రభాకర్, వాసు, సతీష్, నాగరాజు, ,అన్నపూర్ణ,హేమ,నారాయణ, శ్రీహరి, ఉమమహేశ్వరి, సాయి కిషోర్ పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్ పోర్ట్ కు సీతారామరాజు పేరు పెట్టడం ఆదివాసి, గిరి పుత్రులకు గర్వకారణం

--డాక్టర్ సాగి రాజు ఉదయ భాస్కర్ హర్షం



**గుడివాడ,జూలై 31 (వార్తాప్రభ) :** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ స్టేడియం గా నామకరణం చేయటం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారి మంత్రి వర్గానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేసిన అల్లూరి సీతారామ రాజు స్మారక కమిటీ చైర్మన్ సాగిరాజు ఉదయభాస్కరరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే అల్లూరికి సంబంధించి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం ద్వారా చేయడం ఒక భాగమైతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్లూరి అభిమానులందరినీ అలరించేలా భోగాపురం ఎయిర్ పోర్ట్ కు అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు పెట్టడం ఆదివాసీ, గిరిపుత్రులను ప్రపంచ దేశాలలో కీర్తింపబడినట్లేనని సాగిరాజు తెలిపారు.

# దుర్గమ్మ తల్లికి ఆషాడం సారె సమర్పించిన అడ్డపర్ర మహిళలు..



**కృత్తివెన్ను,జూలై 31 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం అడ్డపర్ర గ్రామంలో వేంచేసిన దుర్గామాతకు అడ్డపర్ర గ్రామానికి చెందిన మహిళలు ( ముత్తైదువులు ) ఆషాడమాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి సారెను సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల ఇంట సిరి సంపదలు తులతూగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు...

# సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ముందంజలో నిలుస్తుంది

-అవనిగడ్డ టిడిపి ఇన్చార్జి విక్కుర్తి శ్రీనివాసరావు.



**అవనిగడ్డ,జూలై 31 (వార్తాప్రభ) :** సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ముందంజలో నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. అవనిగడ్డలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి విక్కుర్తి శ్రీనివాస్ వినతి పత్రాలు స్వీకరించారు. అలాగే అర్జీలు ఇవ్వడానికి వచ్చిన వారితో విక్కుర్తి స్వయంగా మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలు తన కార్యాలయానికి వచ్చి స్వయంగా తనకు సమస్యలను చెప్పవచ్చునని విక్కుర్తి అన్నారు. సమస్యల పరిష్కారానికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ముందుగా నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన పార్టీ బాద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే శ్రీనివాసరావు, మోర్ల రాంబాబు, నడకుదిటి జనార్ధనరావు, మెండు చంటి, ఘంటసాల మండల ప్రధాన కార్యదర్శి పరిశే చలపతిరావు, నారా లోకేష్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి వారి దేవస్థానంలో శాకంబరి అలంకరణ మహోత్సవం..



**మోపిదేవి/అవనిగడ్డ,జూలై 31 (వార్తాప్రభ) :** చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల పరిధిలోదక్షిణకాశీగా పేరుగాంచిన మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వరస్వామి వారి దేవస్థానంలో శాకంబరీ అలంకరణ మహోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్లలతో పాటు ఆలయాన్ని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శుక్రవారం అలంకరించారు. దేవస్థానంలోని శ్రీ పార్వతి అమ్మవారు, శ్రీ వన దుర్గాదేవి లను శాకంబరి దేవి అలంకరణలో సుందరంగా అలంకరించారు., శాకంబరి అలంకరణలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. శాకంబరీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవార్లను భక్తులు దర్శించుకొనగా, దేవస్థానం తరపున తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు ప్రసాద్ శర్మ నేతృత్వంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు పూజలు చేశారు. ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ శాకంబరీ అలంకరణకు అవసరమైన 40 వేల రూపాయల విలువ కలిగిన కూరగాయలను వితరణగా అందజేశారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలలో ఎస్ఎస్‌కె విద్యార్థుల ప్రతిభ

## అమరావతి ఛాంపియన్‌షిప్ జిల్లా ఎంపికలకు 18 మంది అర్హత




**మైలవరం,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అమరావతి ఛాంపియన్‌షిప్--2026లో భాగంగా స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం లో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి పోటీలలో మైలవరం పట్టణంలోని ఎస్ఎస్కె హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టు ఎంపికలకు అర్హత సాధించారు. అండర్--17 కబడ్డీ విభాగంలో ఇద్దరు బాలురు, ముగ్గురు బాలికలు ఎంపికయ్యారు. అండర్--17 ఖోఖో విభాగంలో ఐదుగురు బాలురు, ఐదుగురు బాలికలు జిల్లా ఎంపికలకు అర్హత పొందారు. అండర్--17 వాలీబాల్ విభాగంలో ఒక బాలుడు, ఇద్దరు బాలికలు ఎంపికయ్యారు. జిల్లా జట్టు ఎంపిక్లో ఎస్ఎస్కె హైస్కూల్ నుంచి 18 మంది విద్యార్థులు ప్రాతినిధ్యం వహించనున్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లో జిల్లా స్థాయి ఎంపికలకు అర్హత సాధించిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి మోహనరావు, కరస్పాండెంట్ జి.భావన అభినందించారు. క్రీడల్లో మరింత ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, మైలవరం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావా లని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- లీ ఫౌండేషన్ ట్రస్ట్ ఆళ్ళ లీలారాణి
- లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- 350 మంది విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు





**దువ్వాడ (విశాఖపట్నం),జూలై 31 (వార్తాప్రభ) :** ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత అని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఎముకలు, కీళ్ల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని లీ ఫౌండేషన్ ట్రస్ట్ ఆళ్ళ లీలారాణి అన్నారు. దువ్వాడలోని విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్స్ కళాశాలలో లీ ఫౌండేషన్, విజ్ఞాన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ శిబిరంలో సుమారు 350 మంది విద్యార్థినులు ఉచిత వైద్య సేవలు పొందారు. శిబిరంలో శరీర కొలతలు, హ్యాండ్ గ్రిప్ స్ట్రెంగ్త్, బీఎంఐ, హిమోగ్లోబిన్, రాండమ్ బ్లడ్ షుగర్, రక్తపోటు, బోన్ మినరల్ డెన్సిటీ, బాడీ కంపోజిషన్ అనాలిసిస్ వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు, పోషకాహార నిపుణులు పరీక్షల నివేదికలను విశ్లేషించి, విద్యార్థినులకు వ్యక్తిగత ఆరోగ్య సలహాలు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ, ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ముఖ్యంగా విద్యార్థులు సమతుల్య పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సైజ, డాక్టర్ మేఘన, న్యూట్రిషనిస్టులు మాధురి, క్రాంతి, యోగా మాస్టర్ అఖిల్, క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అరుంధతి, డాక్టర్ కె.వి. శ్రీరామ్ ప్రసాద్, ఎ. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- చంద్రబాబు నాయకత్వంలో నవ్యాంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం
- అనాసాగరంలో ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ విజయాల కరపత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జూలై 31 (వార్తాప్రభ) :** అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వమే చిరునామా విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం 1వ వార్డు అనాసాగరం లో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య 'అభివృద్ధి సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం.కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు' కరపత్రాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకుసాగుతో ందన్నారు.విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ కొత్త రూపు దాల్చనుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచారకార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు, కూటమి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో సంక్షేమం అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం



**చేజర్ల ,జూలై 31 (వార్తాప్రభ) :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో ఈ రోజు చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గొల్లపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 24 ఎల్ సోమశిల కాలువ అధ్యక్షులు ఉడతా హాజరత్తయ్య మరియు గొల్లపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు వివరించి వారి సలహాలు సూచనలు తీసుకుని మెరుగైన పాలన అందించటానికి ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని వినియోగించుకోండి



**చేజర్ల ,జూలై 31 (వార్తాప్రభ) :** రెండు వందల యూనిట్లు విద్యుత్ వాడుకొనే ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను మంజూరు చేస్తోందని చేజర్ల మండల భారతీయ యువమోర్చ అధ్యక్షులు శివారెడ్డి తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే మండలంలో చాలా గ్రామాలకు ఏర్పాటు చేశారని శుక్రవారం మడపల్లి గ్రామంలో ఎస్టి కాలనీలో ప్రారంభించారని తెలిపారు.ఈ సందర్భంగా కుండా శివారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు లేకుండా ఉచితంగా సోలార్ ద్వారా ప్రజలు విద్యుత్‌ను పొందే అవకాశం ఉందన్నారు. త్వరలో బీసీలకు రూ.98 వేల రాయితీతో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఓసీలకు మూడు కిలో వాట్ల సోలార్ యూనిట్ పెట్టుకుంటే ప్రభుత్వం రూ.78 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సోలార్ యూనిట్లను మంజూరు చేసినట్టు అయన తెలిపారు.

# ఆత్మకూరులో వక్ఫ్ బోర్డ్ స్థల వివాదం



**ఆత్మకూరు,జూలై 31 (వార్తాప్రభ) :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఎల్ ఆర్ పల్లి ప్రధాన వీధిలో వక్ఫ్ బోర్డు స్థలంలో వివాదం నెలకొంది.ఈ స్థలంలో హద్దులు ఏర్పాటు చేసేందుకు కొందరు ప్రయత్నించగా స్థానిక వక్ఫ్ బోర్డు సిబ్బంది అడ్డుకున్నారు. సంబంధిత వ్యక్తులు అది తమ సొంత స్థలమని పేర్కొనగా సిబ్బంది మాత్రం అది సర్వే నెంబర్ 852 లోని వక్ఫ్ బోర్డు భూమేనని, గతంలో నోటీసులు కూడా ఇచ్చామని తెలిపారు. విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు.స్థల విషయమై సమాచారం అందుకున్న నెల్లూరు వర్ఫ్బ బోర్డ్ అధికారులు అక్కడికి చేరుకున్నారు.కొంతసేపు అధికారులకు స్థల నిర్వాహకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.స్థలాలపై పూర్తిస్థాయిలో సర్వే జరుపుతామని జిల్లా నుండి వచ్చిన వర్ఫ్బ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఖుదావన్ తెలిపారు.

# దివ్యాంగులకు అత్యాధునిక ఎల్ ఎన్ 4 కృత్రిమ చేతులు




**జగ్గయ్యపేట,జూలై 31 (వార్తాప్రభ) :** చెయి కోల్పోయి జీవనోపాధి, దైనందిన పనుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద దివ్యాంగులకు అత్యాధునిక ఎల్ ఎన్ 4 కృత్రిమ చేతులను ఉచితంగా అందించే చేయూత కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వాహక కమిటీ సభ్యులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ, రోటరీ డిస్ట్రిక్ట్ 3020,3150 సంయుక్తంగా చేపట్టిన చేయూత కార్యక్రమన్ని అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కృత్రిమ చెయి సహాయంతో ఉపాధి పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరులో ఆగస్టు 2న, విజయనగరంలో ఆగస్టు 16న, అనంతపురంలో ఆగస్టు 30న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోచేయి కింద భాగంలో కనీసం నాలుగు అంగుళాలు మిగులు చేయు ఉన్న దివ్యాంగులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ముందస్తుగా 88663 06969 నెంబర్ కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కాగా కార్యక్రమంలో అడ్వకేట్, రెడ్ క్రాస్ వత్సవాయి సబ్ బ్రాంచ్ ప్రతినిధి మన్నెం మురళి తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం మెగా క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ గా ది పెన్స్



**ఇబ్రహీంపట్నం,జూలై 31 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గ మెగా క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ గా ఇబ్రహీంపట్నం ది పెన్స్ (జర్నలిస్టులు) జట్టు నిలిచింది. ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ గ్రౌండ్ వేదికగా జూలై 27న ప్రారంభమైన టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ది పెన్స్ (జర్నలిస్టులు), ఆల్ రౌండర్స్ క 11 జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. తొలుత బ్యాటింగ్ కు దిగిన ఆల్ రౌండర్లు నిర్ణీత 10 ఓవర్లలో 70 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ది పెన్స్ టీమ్ 9 ఓవర్లలో 71 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవ సభలో ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ సీనియర్ నేత జంపాల సీతారామయ్య విన్నర్స్ గా నిలిచిన ది పెన్స్ జట్టుకు ట్రోఫీ అందజేశారు. రన్నర్స్ గా నిలిచిన ఆల్ రౌండర్స్ క 11 జట్టుకు మరియు టోర్నమెంట్ లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారు లకు జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, బీజేపీ సీనియర్ నాయకుడు నూతలపాటి బాల కోటేశ్వరరావు, ఇబ్రహీంపట్నం సీఐ ఎ.సుబ్రహ్మణ్యం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులను జర్నలిస్టులను ఒక్క చోటికి చేర్చి క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. నిర్వాహకులు కౌముదిరావు, ఆరీఫ్ లను అభినందించారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కో – ఆప్షన్ మెంబర్ షేక్ మాబు, బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు పయ్యావుల జయలక్ష్మి, తమ్మినేని మాధురి సుధీష్ణ తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE I ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA**
O.S. NO. 2305/2022
Between:
M/s Lakshmi Finance Pvt Ltd Reptd by its Authorized Person / Gorrela Suresh
----------Plaintiff
AND
Pedaitikala Bhagya Sri and 2 others
----------Defendants

**ప్రతివాది నెం : 1**
Pedaitikala Bhagya Sri, w/o Syam Kumar,
aged about 29 years, R/o D.No: 0, Bantumilli Road, Naganna Cheruvu, Gudivada, Krishna District - 521301

**ప్రతివాది నెం : 3**
Pedaitikala, Syam Kumar, S/o Vinod Rao,
aged about 33 years, R/o D.No: 0, Bantumilli Road, Naganna Cheruvu, Gudivada, Krishna District - 521301.

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో 1వ ప్రతివాదికి, 3వ ప్రతివాదికి వాది పంపిన నోటీసులు అందకపోవుటవలన పై తెలిపిన కోర్టు నందు ది: 25-8-2026 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్ష మందు తీర్మానించగలరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**
**వాయిదా తేది : 25-8-26**

**I. VENKATESWARA RAO,** B.Com., B.L.,
**I. VIKRAM KUMAR,** B.A., B.L.,
Advocates
D.No. 29-27-66, Suryanarayana Street, Suryaraopet,
Vijayawada – 520 002
Phone : 0866-2437267
Cell : 9848150815



**గౌరవనీయులైన XIV అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో : విజయవాడ వద్ద (గార్డియన్ / వార్డ్స్ చట్టం కింద)**
జి.డబ్ల్యు.ఓ.పి.నెం. 55/2026
**(బొర్రా మాలవిక మరియు బొర్రా జాహ్నవిక అనే మైనర్ల విషయంలో)**
మధ్య :
బొర్రా కళ్యాణి ------పిటిషనర్
మరియు
NIL ------ప్రతివాది

పైన పేర్కొన్న పిటిషన్, మైనర్లైన బొర్రా మాలవిక మరియు బొర్రా జాహ్నవిక వారి వ్యక్తిగత మరియు ఆస్తికి సంబంధించి పిటిషనర్‌ను గార్డియన్‌గా నియమించాలని మరియు మైనర్లకు చెందిన పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని, కొనుగోలుదారుల పేరిట అవసరమైన పత్రాలను రిజిస్టర్ చేయడం ద్వారా లేదా డెవలపర్లతో అపార్ట్‌మెంట్ల నిర్మాణం కోసం డెవలప్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా, మైనర్ల ఉన్నత విద్య అవసరాలు, నిర్వహణ మరియు ఇతర చట్టపరమైన అవసరాల కోసం విక్రయించడానికి / అన్యాక్రాంతం చేయడానికి అనుమతి ఇవ్వాలని దాఖలు చేయబడిందని సాధారణ ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

గౌరవనీయమైన కోర్టు సాధారణ నోటీసును ప్రజలకు జారీ చేయాలని ఆదేశించింది మరియు పైన పేర్కొన్న జి.డబ్ల్యు.ఓ.పి. 21-08-2026 కు అభ్యంతరాలు ఏవైనా ఉంటే వాటిని స్వీకరించడానికి వాయిదా వేయబడింది.

ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారు 21-08-2026 ఉదయం 10.30 గంటలకు పైన పేర్కొన్న గౌరవనీయమైన కోర్టుకు వ్యక్తిగతంగా లేదా తమ న్యాయవాది ద్వారా హాజరు కావాలి. అలా చేయని పక్షంలో ఈ విషయం చట్ట ప్రకారం తీర్మానించబడుతుంది.

**షెడ్యూల్**
కృష్ణా జిల్లా, తాడిగడప మునిసిపాలిటీ మరియు కంకిపాడు సబ్-రిజిస్ట్రీ పరిధిలోని పోరంకి గ్రామంలో ఉన్న R.S. No. 3/2 లోని మొత్తం 242 చ.గజాలు లేదా 202.34 చ.మీటర్ల స్థలంలో 2/3వ వాటా అవిభాజ్య 161.33 చ.గజాల ఉమ్మడి వాటా స్థలంకు హద్దులు :
**తూర్పు :** ఎలప్రోలు వెంకట్రావు యొక్క ఆస్తి
**దక్షిణం :** యార్లగడ్డ శ్రీ రామకృష్ణ యొక్క ఆస్తి
**పశ్చిమ :** ఇతరుల ఆస్తి
**ఉత్తరం :** బొర్రా హిమాకర్ యొక్క ఆస్తి

// BY ORDER //
**కొల్లిపర కుమార్, న్యాయవాది**
ఫ్లాట్ నెం.104, స్ప్లెండర్ గార్డెన్ అపార్ట్మెంట్స్, సెక్టార్ -1, రోడ్ నెం.5, అయోధ్యనగర్, విజయవాడ-3. మొబైల్: 9440988010



**IN THE COURT OF THE 2nd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA**
I.A. 189 OF 2022
IN
O.S. No. 742 OF 2022
BETWEEN:
Bojja Gopi
----------Petitioner / Plaintiff
AND
Devireddy Siva Sankara Reddy and another
----------Respondents / Defendants
To,
2. Grandhi Gowri Parvathi, Wife of Akula Srinivasa Rao, D.No. 2-535, Ramanaiahpet, Santhi Nagar, Kakinada, Kakinada JCJC

The above numbered case is posted for Notice to Second respondent by way of paper publication. The above Second respondent should appear before the Honourable Court on 17-08-2026 at 10-30 A.M. and file her Counter if, any. Else the second respondent will be decided exparte, and the matter will be decided exparte.

**I. SUBRAHMANYESWARA RAO**
Advocate for Plaintiff
D.No. 23-23-46A, Sivarao Street, Satyanarayanapuram, Vijayawada – 520 011
Cell: 92915 30307



**IN THE COURT OF THE 2nd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA**
O.S. No. 742 OF 2022
BETWEEN:
Bojja Gopi
----------Plaintiff
AND
Devireddy Siva Sankara Reddy and another
----------Defendants
To,
2. Grandhi Gowri Parvathi, Wife of Akula Srinivasa Rao, D.No. 2-535, Ramanaiahpet, Santhi Nagar, Kakinada, Kakinada JCJC

The above numbered case is posted for Suit Summons to Second defendant by way of paper publication. The above Second defendant should appear before the Honourable Court on 17-08-2026 at 10-30 A.M. and file her Written Statement if, any. Else the second Defendant will be decided exparte, and the matter will be decided expertly.

**I. SUBRAHMANYESWARA RAO**
Advocate for Plaintiff
D.No. 23-23-46A, Sivarao Street, Satyanarayanapuram, Vijayawada – 520 011
Cell: 92915 30307



**SUIT SUMMONS**
**IN THE COURT OF II ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**
O.S. NO. 577 OF 2021
BETWEEN :
STATE BANK OF INDIA, RACPC-1
rep by its Chief Manager
----------Plaintiff
AND
Thummala Byula daughter of Danieyulu, 5-23 Nuzvid Road, Hanuman Junction - 521 105
----------Defendant No.1

First Defendant take suit summons in the above suit filed against you by the Plaintiff for recovery of amount of Rs.1,63,139/- under loan account No.57045479373 and the suit stands posted to 08-09-2026 for your appearance, at 10.30 A.M., before this Hon'ble Court on that day. Else next step follows. Else next step follows.

// By Order //
**T.V.N. VASUDEVARAO**
Advocate for PLAINTIFF.



**SUIT SUMMONS**
**IN THE COURT OF II ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**
O.S. NO. 1317 OF 2022
BETWEEN :
STATE BANK OF INDIA, RACPC-II
rep by its Chief Manager
----------Plaintiff
AND
Kasukurthi Mahesh Babu son of Raja, D.No. 61-19-1/1,Alla Challarao Street, Ambika Nilayam, Ramalingeswara Nagar, Vijayawada-13
----------Defendant

Defendant take suit summons in the above suit filed against you by the Plaintiff for recovery of amount of Rs.1,78,564/- under loan account No.37897378908 and the suit stands posted to 28-08-2026 for your appearance, at 10.30 A.M., before this Hon'ble Court on that day. Else next step follows. Else next step follows.

// By Order //
**T.V.N. VASUDEVARAO**
Advocate for PLAINTIFF.


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు!!

**డిగ్రీ, పీజి అడ్మిషన్లు ప్రారంభం**

**బిఆర్ఏఓయూలో చేరండి -- భవిష్యత్తు తీర్చిదిద్దుకోండి**

**అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు**




**పెద్దపల్లి జూలై 31 (వార్తాప్రభ):** గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో (కోడ్: 055) 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లర్నర్ సపోర్ట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, రూరల్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ డాక్టర్ ఎన్. కిషన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్, అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ, బి.ఏ , బి.కామ్ , బి.ఎస్సీ వంటి పలు డిగ్రీ కోర్సులలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేశారు. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్ డిప్లొమా (10ం2) పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థులు నేరుగా ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు నెట్ సెంటర్లు లేదా మీ-సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని వారు సూచించారు. అంతేకాకుండా ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కూడా తమ విద్యా సంవత్సరం ఫీజును చెల్లించి అడ్మిషన్‌ను రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఫీజు చెల్లింపునకు మరియు నూతన ప్రవేశాలకు ఆగస్టు 07ని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచారం లేదా ఇతర వివరాల కోసం 7382929655, 9849740479నంబర్లను సంప్రదించవచ్చని అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ తెలియజేశారు.

## పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు పోలీస్ శాఖకు ఆదర్శప్రాయం

**-పోలీస్ కమిషనర్ డా. రమేష్**



**శేరిలింగంపల్లి,జూలై 31 (వార్తాప్రభ):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజాసేవ, నేర నియంత్రణలో విరమణ పొందిన అధికారులు అందించిన సేవలు పోలీసు శాఖకు ఆదర్శప్రాయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్ డీసీపీ కె.పుష్ప, డీసీపీ (సీఏఆర్) పి. సంజీవ్‌తో పాటు ఇతర అధికారులు, విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐలు ఆర్. కిషన్ సింగ్ (మొయినాబాద్), ఎల్. రాజేశ్వర్ (షాద్‌నగర్), మహమ్మద్ నూర్ ఉద్దీన్ (ఆర్‌జీఐఏ ట్రాఫిక్),ఆర్ఎస్ఐలు మహమ్మద్ అబ్దుల్ ఖాదీర్, మహమ్మద్ మక్సూద్ ఘోరీ, మహమ్మద్ అబ్దుల్ జలీల్ (సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), హెడ్ కానిస్టేబుల్ గెనుగుల రమేష్ (రాజేంద్రనగర్)లకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## వసుధ అపార్టుమెంట్ వద్ద తీవ్రమైన డ్రైనేజీ సమస్య తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

**రోజంతా అక్కడే ఉండి సమస్య పరిష్కారానికి శ్రమించిన జలమండలి అధికారులు, కాలనీవాసులు**

**రెండు రోజులుగా కొలిక్కిరాని మురుగునీటి సమస్య..**

**ఆందోళనలో నివాసితులు**



**కుత్బుల్లాపూర్, జూలై 31, (వార్తాప్రభ) :** స్థానిక వసుధ అపార్టుమెంట్ సమీపంలో గత రెండు రోజులుగా డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. నిత్యం మురుగునీరు రోడ్డుపైకి చేరడంతో పాటు అపార్టుమెంట్ పరిసరాల్లో నిలిచిపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ సమస్య తీవ్రతను గ్రహించిన హైదరాబాద్ జలమండలి సీజీఎమ్ ప్రభాకర్, డిజీఎమ్ ప్రసాద్ బాబు, మేనేజర్ శివప్రసాద్ ఉదయం నుండి సాయంత్రం వరకు క్షేత్రస్థాయిలోనే ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో పాటు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘు, ప్రతినిధులు కరణ్, మహేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్ధిరాములు, బచ్చ జ్ఞానేశ్వర్ మరియు అపార్టుమెంట్ వాసులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ గత రెండు రోజులుగా సమస్య పరిష్కారం దిశగా అడుగులు ముందుకు పడకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీరు నిలవడం వల్ల అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, కాలనీవాసులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. జలమండలి ఉన్నతాధికారులు స్పందించి అత్యాధునిక యంత్రాల ద్వారా తక్షణమే ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వసుధ అపార్టుమెంట్ నివాసితులు, కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పదవీ విరమణ సహాజ ఘట్టం!!

- ప్రజా సేవే పోలీసుల గొప్ప బాధ్యత
- ఉద్యోగం ముగిసినా అనుబంధం కొనసాగుతుంది
- రిటైర్ ఉద్యోగులకు పోలీస్ శాఖ అండ
- సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి జూలై 31(వార్తాప్రభ):** రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) సంజీవయ్యకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘన సత్కారం నిర్వహించారు. శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు జ్ఞాపిక అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమైన ఘట్టమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సంజీవయ్య ఎన్నో సంవత్సరాలు అంకితభావంతో సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. ఉద్యోగ విరమణతో సేవలకు ముగింపు వచ్చినా పోలీస్ శాఖతో అనుబంధం కొనసాగుతుందని, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సంజీవయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, వారి పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్



ఏసీపీ రమేష్, ఆర్ఐ రమేష్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, సీసీ సందీప్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొని సంజీవయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామగుండంలో గజిబిజి పాలన!!

- ఒకరు కడితే.. ఇంకొకరు కూలుస్తున్నారు
- విజిలెన్స్ విచారణ డిమాండ్
- కక్షసాధింపు చర్యలు మాని, సమస్యలు తీర్చాలి
- కోరుకంటి చందర్, కౌశిక హరి డిమాండ్

**పెద్దపల్లి బజూలై 31(వార్తాప్రభ):** గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తా షాపింగ్ కాంప్లెక్స్‌ను బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కౌశిక హరి శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం రామగుండం నియోజకవర్గంలో ఒక నాయకుడు కడితే మరొకరు కూల్చేసేంత గజిబిజి, అస్తవ్యస్త పాలన నడుస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ వ్యవహారంలో పారదర్శకత లోపించిందని, ఎన్నో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ దీనిపై తక్షణమే సింగరేణి విజిలెన్స్ విభాగంచే సమగ్ర విచారణ జరిపించాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ఇక్కడే ఉపాధి పొందుతున్న అసలైన లబ్ధిదారులకు వన్ టైమ్ సెటిల్మెంట్ పద్ధతి ద్వారా షాపులు కేటాయించి వారికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రామగుండం నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే కేవలం చిన్నపాటి వర్షం పడితే చాలు ప్రజల ఇళ్లలోకి వరద నీరు చేరి కనీస జీవనం సాగించలేని దుస్థితిపై ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. అభివృద్ధి పేరిట కేటాయించిన ఆ కోట్లాది రూపాయల నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ప్రజలకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో కక్షసాధింపు రాజకీయాలు మాని, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని హెచ్చరించారు. స్థానిక వ్యాపారులకు, ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి హక్కుల సాధన




కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. తీవ్రమైన దుమ్ము, వరద ముంపు సమస్యలతో అల్లాడుతున్న గోదావరిఖని వాసులకు శాశ్వత పరిష్కారం చూపడంలో కాంగ్రెస్ వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రావు, మూల విజయ రెడ్డి, జేవి రాజు, పట్టణ అధ్యక్షుడు మెతుకు దేవరాజులతో పాటు నాయకులు బొడ్డు రవీందర్, ఇదినూరు శ్రీకాంత్, ఐ సత్యం, మారుతి, దొమ్మేటి వాసు, కాల్వ శ్రీనివాస్, గడపురం కళ్యాణ్, సత్యవతి, చింటూ సాయి తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన స్వరాన్ని వినిపించారు.

# కేటీఆర్‌పై తప్పుడు కేసులు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది

- బిఆర్ఎస్ నేత కుంట సిద్ధిరాములు
- ఈ-కార్ రేస్ కేసు నుండి కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు
- నాంపల్లి కోర్టు వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడిన 132 డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి

**హైదరాబాద్, జూలై 31, (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా అవి న్యాయస్థానాల ముందు నిలవడం లేదని బీఆర్ఎస్ పార్టీ 132 డివిజన్ ప్రధాన కార్యదర్శి కుంట సిద్ధిరాములు పేర్కొన్నారు. శుక్రవారం నాడు నాంపల్లి కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై అభూతకల్పనలతో తప్పుడు ఆరోపణలు చేస్తోందని కుంట సిద్ధిరాములు ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా ఈ-కార్ రేస్ కేసు నుండి కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు రావడం ఖాయమని



ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలని చూసిన కాంగ్రెస్ నాయకుల ప్రయత్నాలు చివరికి సీఎం రేవంత్ రెడ్డి మెడకే చుట్టుకున్నాయని విమర్శించారు. గతంలో డబ్బు సంచులతో దొరికిపోయిన చరిత్ర ఉన్న రేవంత్ రెడ్డి, ఇతరులపై వేళ్లు చూపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేటీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని బదనామ్ చేయాలనే పిచ్చి ప్రయత్నాలను కాంగ్రెస్ నాయకులు వెంటనే మానుకోవాలని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ప్రతిపక్షంపై అబద్ధపు కేసులు బనాయించడం మాని, ముందుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తీవ్ర అంతర్గత కుమ్ములాటలను, విభేదాలను చక్కదిద్దుకోవాలని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వం, దృష్టి మరల్చేందుకే ఇలాంటి కేసుల రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు

# రాజకీయా పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం

- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, స్థాన మార్పులపై ప్రతిపాదనలకు ఆహ్వానం
- సమావేశంలో పాల్గొన్న సహాయక ఓటరు నమోదు అధికారి (ఏఈఆర్ఓ), డెప్యూటీ కమిషనర్ వెంకటరాములు




**గాజులరామారం, జూలై 31, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం సర్కిల్‌లోగల పోలింగ్ కేంద్రాల పరిధికి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం కీలక సమావేశం నిర్వహించబడింది. గాజులరామారం సహాయక ఓటరు నమోదు అధికారి (ఏఈఆర్ఓ) మరియు డెప్యూటీ కమిషనర్ యు. వెంకటరాములు, ఎన్నికల సూపరింటెండెంట్ బి. బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన పలు ప్రతిపాదనలను ప్రజాప్రతినిధుల ముందు ఉంచారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) మరియు స్థాన మార్పుల విషయమై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సలహాలను సమర్పించాలని అధికారులు కోరారు. ఏదైనా పోలింగ్ కేంద్రం స్థలాన్ని మార్చాల్సిన అవసరం ఉన్నా లేదా సదుపాయాలను మెరుగుపరచడానికి తగిన ప్రతిపాదనలు ఉన్నా, సరైన కారణాలతో అధికారులకు అందజేయాలని సూచించారు.

**దోమల నివారణపై డ్రై డే అవగాహన** అనంతరం గాజులరామారం సర్కిల్ 57 పరిధిలోని దేవేందర్ నగర్ వార్డు మహాదేవపురంలో ఫ్రైడే డ్రై డే (దోమల నివారణ శుక్రవారం) కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ దోమల వ్యాప్తిని అరికట్టాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

## నాలుగు రోజులైనా బాలయ్య ఆచూకీ లభించకపోవడం ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యం

### ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు



**శేరిలింగంపల్లి,జూలై 31 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ రైల్వే అండర్‌పాస్ సమీపంలోని నాలాలో గల్లంతైన బాలయ్య (70) ఆచూకీ నాలుగు రోజులైనా లభించకపోవడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విమర్శించారు. మాజీ కార్పొరేటర్లు బొబ్బ నవతారెడ్డి, అల్లాఉద్దీన్ పటేల్, మిద్దెల మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ వర్షాకాలంలో నాలాలు, మ్యాన్‌హోళ్ల వద్ద భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. గాలింపు చర్యలను వేగవంతం చేసి, బాలయ్య ఆచూకీని వెంటనే గుర్తించాలని,కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## గల్లంతైన బాలయ్య ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు.

**గాలింపు చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు తగు సూచన ఇచ్చిన ఎమ్మెల్యే**



**శేరిలింగంపల్లి,జూలై 31 (వార్తాప్రభ):** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని వైశాలీ నగర్ రైల్వే అండర్‌పాస్ సమీపంలో ప్రమాదవశాత్తు నాలాలో గల్లంతైన బాలయ్య (70) ఆచూకీ కోసం రామకృష్ణ నగర్ కాలనీలో కొనసాగుతున్న గాలింపు చర్యలను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డీసీలు శ్రీనివాస్, సేవా ఇస్లావత్, సిఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, హైడ్రా, పోలీసులు, ట్రాఫిక్, ఎన్‌డీఆర్ఎఫ్, జలమండలి అధికారులతో కలిసి గాలింపు చర్యలను సమీక్షించారు. గల్లంతైన వ్యక్తి కోసం గాలింపును మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అర్ధరాత్రి 2 గంటల వరకు నాలా అవుట్‌లెట్‌లు, చెరువు ఇన్‌లెట్,అవుట్‌లెట్‌లను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి మ్యాన్‌హోల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ,కెమెరాల సహాయంతో గాలింపు కొనసాగుతోందన్నారు. ఆచూకీ లభించే వరకు అన్ని శాఖల సమన్వయంతో గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. అనంతరం బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయం అందేలా కృషి చేస్తానని, వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారం అందజేస్తున్న హనుమాన్ నగర్ ఫౌండర్ ఆర్.ఎం.రాజు.



**కూకట్ పల్లి,జూలై 31(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ లో విస్తృతంగా ప్రకటించిన హనుమాన్ నగర్ వ్యవస్థాపకులు ఆర్ఎం రాజు. ఈ సందర్భంగా ఆర్.ఎం రాజు మాట్లాడుతూ ఓటర్ల గణన ముగుస్తున్నందున చివరి తేదీ వరకు వేచి చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరు ఎన్యుమరేషన్ ఫారాలు స్థానిక బిఎల్ఓ కు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు టీ.నర్సింలు, హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, వెంకటేష్,బిఎల్ఓ ప్రమీల,బిఎల్ఎ లు రాములు, వీరేష్,లలిత రాజేశ్వరి, కాలనీవాసులు జ్యోతి తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పన సమస్యలను తక్షణమే పరిష్కరించండి.

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గాంధీ కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్ హమీద్ పటేల్**



**శేరిలింగంపల్లి,జూలై 31 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని మస్తాన్ నగర్ కాలనీలో నిర్వహించిన "వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ కాలనీవాసుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శాకాంబరి ఉత్సవాలలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూలై 31 (వార్తాప్రభ):** శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో నిర్వహించిన శాకాంబరి ఉత్సవాల్లో తెలంగాణ యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా అతిథి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్,రాజమోహన్ రావు, ఓబుల్ రెడ్డి, నాగరాజు యాదవ్, వెంకటేశ్వర్లు, వెంకటరామయ్య, అనంత రెడ్డి, సన్నీ యాదవ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.